ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

మంగళవారం 04-11 -2025 | సంపుటి: 27 సంచిక: 196
Tuesday 04- 11- 2025 | Vol.No 27 Issue No .196
హైదరాబాద్ Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



- ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్
- ప్రమాదంలో 20 మంది మృతి
- పలువురికి తీవ్ర గాయాలు
- క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం

రంగారెడ్డి,నవంబర్3 : రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయ డ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకు పోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీ సులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షత గాత్రు లను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృత దేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్త యినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షత గాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సుతాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్– బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్

మిగతా2లో..





## ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి
### తక్షణ సహాయక చర్యలకు ఆదేశం



రంగారెడ్డి,నవంబర్3 :చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియ జేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందు బాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం

మిగతా2లో..

## చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

- అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది
- స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం





హైదరాబాద్,నవంబరు3 : చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

మిగతా2లో..

## అక్షయ పాత్ర పౌండేషన్ ఆధ్వర్యంలో కొడంగల్ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం..

- నవంబర్ 14న కొడంగల్‌లో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి రావాలని సీఎం కు ఆహ్వానం



హైదరాబాద్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు అక్షయ పాత్ర ఫౌండేషన్ ముందుకు వచ్చింది. సోమవారం ఉదయం అక్షయ పాత్ర పౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిశారు. నవంబర్ 14వ తేదీన కొడంగల్ లో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు కొడంగల్ సమీపంలోని ఎన్కేపల్లిలో రెండెకరాల విస్తీర్ణంలో అక్షయ పాత్ర ఫౌండేషన్ గ్రీన్ ఫీల్డ్ కిచెన్ నిర్మించనుంది. గ్రీన్ ఫీల్డ్ కిచెన్ లో వండిన భోజనాన్ని నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనానికి ఒక్కో విద్యార్థికి రూ.7 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. నాణ్యమైన భోజనం తయారు చేసి అందించేందుకు అక్షయ ఫౌండేషన్ దాదాపు రూ.25 వరకు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వం

మిగతా2లో..

## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడావు

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్
- కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులు చవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణ పనులపై సిఎం రేవంత్ పరిశీలన



నాగర్‌కర్నూల్,నవంబర్3 : రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్–ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్‌ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా

మిగతా2లో..

## పత్తి కొనుగోళ్లలతో సిసిఐ నిబంధనలు మార్చాలి

- కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ



హైదరాబాద్,నవంబర్3 : పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు

మిగతా2లో..

## దయనీయంగా పత్తి రైతుల పరిస్థితి

- తేమ పేరుతో మోసం చేస్తున్నారు
- జిల్లా పర్యటనలో కవిత విమర్శలు




ఆదిలాబాద్,నవంబర్3 : రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా

మిగతా2లో..

## అమెరికా అణ్వస్త్ర ప్రయోగాలు

- సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్
- పాక్ కూడా పరీక్షలు చేసిందంటూ వ్యాఖ్యలు



వాషింగ్టన్,నవంబర్3 : మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత

మిగతా2లో..

## లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీ

- పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు
- ఎపిలో 20వేల కోట్ల పెట్టుబడులకు హిందూజా గ్రూపు అంగీకారం



అమరావతి,నవంబరు3 : లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీగా గడిపారు. పలువురు పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీలు అయ్యారు. ఏపీకి పెట్టుబడులు ఆహ్వానించేందుకు లండన్ పారిశ్రామిక వేత్తలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరుసగా సమావేశాలు నిర్వహించారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్ల్డ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం భేటీ అయ్యారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థ అతిపెద్ద విద్యుత్ సరఫరాదారుగా ఉంది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతి, విశాఖపట్నంలలో నూతన టెక్నాలజీ

మిగతా2లో..

## కార్తీకమాసంలో ఆలయాలకు భక్తుల రద్దీ

- కార్తీక పౌర్ణమితో పెరగనున్న భక్తుల తాకిడి
- తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటి సిఎం సూచన
- కాకినాడ జిల్లా పరిధిలో ఆలయాలపై సూచనలు



అమరావతి,నవంబరు3 : పవిత్రమైన కార్తిక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ఇటీవలి శ్రీకాకుళం ఘటన నేపథ్యంతో అధికారులు అప్రమ త్తంగా ఉండాలన్నారు. ఆయా ఆలయాల్లో రద్దీకి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై అధికారులు సమన్వ యంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాల్లో ఏర్పాట్లపై పవన్ దిశా నిర్దేశం చేశారు. కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో దేవా దాయ శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసిద్ధ క్షేత్రాలతో పాటు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయ శాఖ అధికారులు

మిగతా2లో..

మొదటిపేజీ తరువాయి..

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



అయింది. ఈ ఘటనతో చేవెళ్ల- వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచి పోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

## ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం





వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, డస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడంగల్ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం..

చెల్లించే నిధులకు అదనంగా అయ్యే ఖర్చును అక్షయ పాత్ర ఫౌండేషన్ భరిస్తుంది. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధుల సాయంతో ఈ పథకం అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. గత ఏడాది డిసెంబర్ నుంచి ఈ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ అందించే పథకం విజయవంతంగా అమలవుతుంది. 312 పాఠశాలల్లో దాదాపు 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయాన్నే అల్పాహారం అందిస్తున్నారు. అన్ని గ్రామాల్లో పిల్లలు, తల్లిదండ్రుల నుంచి ఈ పథకానికి మంచి స్పందన వచ్చింది. ఈ పథకం దేశంలోనే అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.



# పత్తి కొనుగోళ్లలతో సిసిఐ నిబంధనలు మార్చాలి

పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేయాలి. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# దయనీయంగా పత్తి రైతుల పరిస్థితి

రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీలు, రైతుల సమస్యలపై మాట్లాడారు.

# అమెరికా అణ్వస్త్ర ప్రయోగాలు

తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ (ఆనిమిజిటి ఉనబీఫూ) ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లు ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలి పోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేము ఈ పరీక్షలు నిర్వహిస్తాం అని ట్రంప్ వెల్లడించారు. రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో జరిగిన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు 'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశానని ట్రంప్ తెలిపారు.

# ఎల్లయ్యగౌడ్ కుటుంబంలో తీవ్ర విషాదం

## ముగ్గురు అక్కాచెల్లెళ్లు ప్రమాదంలో దుర్మరణం

రంగారెడ్డి,నవంబర్3 : రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కుమార్తెలు ఈ ప్రమాదంలో మృతిచెందారు. అక్కాచెల్లెళ్లు తనూష, సాయి ప్రియ, నందిని మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో చదువుతున్న ముగ్గురూ.. గత నెల 15న జరిగిన ఓ పెళ్లివేడుకలో పాల్గొనడానికి గడిపారు. తల్లిదండ్రులతో పాటు బంధువులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఎల్లయ్యగౌడ్ డ్రైవర్‌గా పనిచేస్తూ పిల్లల్ని చదివించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు. ఒక కుమార్తెకు వివాహం కాగా.. మిగిలిన ముగ్గురు కుమార్తెలు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబం, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్‌కు చెందిన అఖిలరెడ్డి అనే యువతి కూడా ఇదే ప్రమాదంలో చనిపోయారు. ఎంబీఏ చదువుతున్న కుమార్తె మృతితో అఖిల తల్లి, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనాస్థలానికి వచ్చి బోరున విలపించారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడావు

మన్నెవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1,టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలను కుంటే అడ్డంకులు సృష్టిస్తు న్నారని మండిపడ్డారు. ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్లు ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మునుపనుకు గురవుతున్న మర్రిపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీ



ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎం వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు స్పష్టం చేశారు సీఎం. 160 గిగావాట్ల గ్రీన్‌ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని వెల్లడించారు. అలాగే, విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలు వివరించారు ముఖ్యమంత్రి. ఈ రంగంలో ఏపీ నిర్దేశిరుచుకున్న మన లక్ష్యాలను వెల్లడించారు ముఖ్యమంత్రి. ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గ్రీన్ ఫీట్జరాల్డన్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. ఇకపోతే యూకే పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు హిందూజా గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ నిర్ణయించింది. విశాఖలో హిందూజా పవర్‌ప్లాంట్ సామర్థ్యాన్ని 1,600 మెగా వాట్లు పెంచడం, రాయలసీమ విద్యుత్ ఎ-లాంట్లు, మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ఎ-లాంట్, ఏపీ వ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఆ సంస్థ దశవారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, హిందూజా గ్రూప్ మధ్య ఒప్పందం కుదిరింది.

# కార్తీకమాసంలో ఆలయాలకు భక్తుల రద్దీ

నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణమే అందజేయాలని అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ప్రాంగణంలో క్యూలైన్ల నిర్వహణ ఉండాలి. క్యూ లైన్లపైనా, ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీకి తగిన విధంగా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, చెత్త పేరుకుపోకుండా పారిశుధ్య నిర్వహణను స్థానిక సంస్థల యంత్రాంగం చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని బట్టి ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ బస్సులు నడపాలి. రద్దీ సమయాల్లో ఆయా క్షేత్రాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ఆలయాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆయా ఆలయాల్లోనూ భక్తుల రద్దీ విషయమై పర్యవేక్షణ చేయాలి. ఈ నెల 5న కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ మరుసటి రోజు ఉండే రద్దీని అంచనా వేసుకోవాలన్నారు.మరీ ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య ఊహించని విధంగా పెరుగుతోంది. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా దేవాదాయ,పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి.

## జోగి దంపతులను కస్టడీకి ఇవ్వండి పిటిషన్ దాఖలు చేసిన ఎక్సైజ్ శాఖ

అమరావతి,నవంబరు3 : నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏపీ ఎక్సైజ్‌శాఖ పిటిషన్ దాఖలు చేసింది. జోగి రమేశ్‌తోపాటు ఆయన సోదరుడు రామును 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో అద్దేపల్లి సోదరులను ఎక్సైజ్ శాఖ రెండోసారి కస్టడీకి కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ ఈ నెల 6కి వాయిదా పడింది. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు రామును న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండ్ విధించిన నేపథ్యంలో వారిద్దర్నీ విజయవాడ జైలు నుంచి నెల్లూరు జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్‌ను అరెస్టు చేసిన సిట్ అధికారులు.

# విద్యార్థినులపై పరోఫెసర్ వేధింపులు

## గుట్టుచప్పుడు కాకుండా రాజీయత్నాలు

## విషయం తెలియడంతో విద్యార్థి సంఘాల ఆందోళన

తిరుపతి,నవంబరు3 : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థినులపై ప్రొఫెసర్ వేధింపుల ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై రాజీ వ్యవహారాలు సాగడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. సైకాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డి విద్యార్థినుల్ని వేధిస్తున్నారని, సీనియర్ విద్యార్థులతో ర్యాగింగ్ చేయిస్తున్నట్లు నలుగురు విద్యార్థినులు రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని గుట్టుచప్పుడు కాకుండా పరిష్కరించేందుకు మహిళా హాస్టల్ వార్డెన్లను పిలిపించి రాజీ ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం జరగడంతో విద్యార్థి సంఘాల నేతలు రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని ఆందోళనకు దిగారు. రెక్టార్ అప్పారావు బాధిత విద్యార్థినుల్ని తన ఛాంబర్‌కు పిలిపించి ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డితో రాజీ చేయించేందుకు ప్రయత్నించారన్న సమాచారం పై విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెక్టార్ ఛాంబర్ తలుపులు పగులగొట్టి లోపలికి దూసుకెళ్లారు. అనంతరం రిజిస్ట్రార్, రెక్టార్లు విద్యార్థి సంఘాల నేతలతో సమావేశమై చర్చించారు. సీనియర్ విద్యార్థులను సస్పెండ్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య నరసింగరావు దిల్లీలో ఉన్నందున రిజిస్ట్రార్ ఆయనతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రొఫెసర్‌పై విచారణ కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఎస్పీకి సైతం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వీసీ బుధవారం తిరిగి వచ్చిన తర్వాత కమిటీ ఏర్పాటు చేసి ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డిని సస్పెండ్ చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనను విరమించాయి. ఈ ఆందోళన సమయంలో పోలీసులతో జరిగిన తోపులాటలో పలువురు విద్యార్థి నేతలు గాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, ఎన్ఎల్ఎస్ఏ, జీఎన్ఎస్, జేబీఎస్ఎఫ్ నాయకులు రవి, అక్బర్, అశోక్, వినోద్, చలపతి, జెన్నె మల్లికార్జున, సుందర్ రాజు, శివశంకర్ నాయక్, తిరుమలేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## జూబ్లీహిల్స్ గెలుపోటములతో ఒరిగేదేమిటి ?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు మూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ ప్రతిష్టాత్మకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పులు ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్నిక ఫలితంలో ఏదో జరుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివస్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కూడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలిపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింత రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఇక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటన్న దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూసి నిర్ణయించలేరు. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబారా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బులు సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోచిపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబారా పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజా జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నగదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దరి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నాయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలిపోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప ప్రజలకు లాభం లేదు.

# దమ్ముంటే రండి, చర్చకు సిద్ధం'

## భూముల వివాదంపై ఎమ్మెల్యే గాంధీ సంచలన సవాల్

శేరిలింగంపల్లి. నవంబర్ 3(విజన్ ఆంధ్ర): శేరిలింగంపల్లి: ప్రభుత్వ భూముల కబ్జాలపై హైడ్రా (HYDRA) చేపడుతున్న కూల్చివేతలను తాను స్వాగతిస్తున్నానని, అయితే ప్రైవేటు భూములపై దాడులు, రాళ్లు కొట్టడం ఎంతవరకు సమంజసమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ బీఆర్ఎస్ శాసనసభ్యులను, మాజీ స్పీకర్‌ను, మాజీ మంత్రిని నిలదీశారు. తన భూముల వ్యవహారంపై వస్తున్న ఆరోపణలకు వివరణ ఇస్తూనే, ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

'11 ఎకరాలు వాస్తవం: 1991 నుంచే మా సొంతం'

తనపై కొందరు ఎమ్మెల్యేలు చేస్తున్న ఆరోపణల్లోని ముఖ్య అంశమైన 11 ఎకరాల కొనుగోలుపై గాంధీ స్పష్టత ఇచ్చారు. "నేను రాజకీయాల్లోకి వచ్చాక ఎటువంటి భూములు కొనలేదు. ఆ 11 ఎకరాలు కొన్న మాట వాస్తవమే, కానీ అది నేను ఒక్కడినే కొన్నది కాదు. మేము తొమ్మిది మంది కుటుంబ సభ్యులు, మాజీ కార్పొరేటర్ శోభనాద్రి, నిజామాబాద్ సభ్యులు కలిసి అరకరం, అరకరం చొప్పున 1991లోనే కొనుగోలు చేశాం" అని వివరించారు.

నిర్దిష్ట ఆధారాలు: 1991 నాటి పైసల్ పట్టీ, పహానీ, రిజిస్టర్ డాక్యుమెంట్లు, మోటివేషన్, నక్ష వంటి అన్ని లింక్ డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.

కోర్టు తీర్పు: 2008లోనే కొందరు తమ భూమి SFCదని కోర్టుకు వెళ్లగా, రెవెన్యూ అధికారులు హైకోర్టుకు తమది 'ప్రైవేటు భూమి' అని అఫిడవిట్ సమర్పించారని, 2010లో తీర్పు కూడా వచ్చిందని ఆయన వెల్లడించారు.

అబద్ధపు ఆరోపణలు, కేటీఆర్ ప్రస్తావన: కొంతమంది తెలిసి తెలియక కొద్దిమంది అమాయకులను తప్పుదారి పట్టించి, ఒకటికి పదిసార్లు అబద్ధాలు చెప్పడం మూలంగా దానిని నిజమని నమ్మిస్తున్నారు. 11 ఎకరాల గాంధీ అని కొందరు శాసనసభ్యులు ఓర్వలేక కేటీఆర్‌కు చెప్పడం మూలంగా ఆయన కూడా అదే మాట్లాడడం జరిగింది. అది తప్పు" అని గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలోనూ, 2014, 2018, 2024 ఎన్నికల సమయంలో కూడా తాను ఈ ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో దాఖలు చేశానన్నారు. "వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే అభినందిస్తాం, స్వాగతిస్తాం" అని పేర్కొన్నారు.

నీ సంపద ఎట్లా వచ్చింది? 1000 కోట్లకు ఎలా ఎదిగావు?'

తనపై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యేను ఉద్దేశిస్తూ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. "జగద్గిరిగుట్ట నుంచి స్లిప్పర్స్ వేసుకుని మీసాల వీరప్పన్ మాదిరిగా నడిచిన నువ్వు, ఈరోజు 1000 కోట్లకు పైగా ఎలా ఎదిగావు? ఏ వ్యాపారం చేసి ఆ సంపద సంపాదించావో చెప్పాలి" అని నిలదీశారు.

భారీ ఆరోపణలు: ఐడీపీఎల్ ల్యాండ్‌ను కబ్జా చేసి సంపాదించారా? 166/6 సర్వే నెంబర్‌లో ఎకరం ఎక్కువ కలుపుకుని స్కూలు కట్టుకోవడం వాస్తవం కాదా?

పన్నుల ఎగవేత: ప్రభుత్వం 30 లక్షల టాక్స్ విధించగా, కేవలం 7 లక్షలు మాత్రమే కడుతూ ప్రభుత్వానికి రావాల్సిన టాక్స్‌ను ఎగ్గొట్టలేదా? అని ప్రశ్నించారు.

రాజకీయ సవాల్: 'సీబీఐ విచారణకు రెడీ, నీకు దమ్ముందా?'

"నా విషయంలో ఇంత క్లారిటీగా ఉన్నప్పుడు నా మీద బురద జల్లడం సమంజసమా?" అని ప్రశ్నించిన గాంధీ, బహిరంగ చర్చకు సవాల్ విసిరారు.

"మీకు దమ్ము ధైర్యం ఉంటే రండి. మీడియా సమక్షంలో బహిరంగంగా మీకు తెలిసిన వారిని తీసుకొని రండి. చర్చకు పెడదాం." అన్ని డాక్యుమెంట్లతో తాను ఎక్కడికి రమ్మన్నా వచ్చి ప్రదర్శనకు పెడతానని ఛాలెంజ్ చేశారు.

నిఘా సంస్థల విచారణకు డిమాండ్: "2014 నుండి 2024 దాకా ఏ శాసనసభ్యుడు ఎంత అక్రమాస్తులు సంపాదించాడో సీబీఐ, ఈడీ, హోంమినిస్టర్‌కు, మోదీకి దర్యాప్తు సంస్థలకు అప్పజెప్పడానికి నేను రెడీగా ఉన్నాను. నువ్వు రెడీగా ఉన్నావా? నీకు దమ్ముందా?" అని పక్క నియోజకవర్గ ఎమ్మెల్యేకు ఆగ్రహంగా ఛాలెంజ్ విసిరారు.

పేదల పొట్ట కొట్టడానికి కారకులు ఎవరు?

హైడ్రా చర్యలు బాగున్నా, పేద ప్రజల పొట్ట కొట్టడాన్ని తాను ఖండిస్తున్నా నన్న గాంధీ, దీనికి కారకులు ఎవరు అని ప్రశ్నించారు. "ఆ పేద ప్రజలకు భూములు ఎవరమ్మారు? ఆ పేద ప్రజలను మోసం చేసింది ఎవరు? పెద్దాయన (మాజీ స్పీకర్), మంత్రిగా పనిచేసిన వారు నిజాయితీగా ఆలోచించి మోసం చేసిన వారిని వదిలిపెట్టి, ఇటువంటి కార్యక్రమాలు చేయడం మంచిది కాదు" అని హితవు పలికారు.

త్వరలో సంచలనం: కూకట్‌పల్లి సర్వే నెంబర్ 90, ఐడీపీఎల్ భూములు, బోరంపేట, బాచుపల్లి ప్రాంతాలలో జరిగిన కబ్జాల బాగోతాన్ని అన్ని ఆధారాలతో త్వరలో ప్రెస్ క్లబ్‌లో బట్టబయలు చేస్తానని గాంధీ హెచ్చరించారు.

## మా గూడేనికి ఇందిరమ్మ ఇండ్లు రాలే .....!



ములుగు నవంబర్ 03 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మండలం సర్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని లాలయిగూడెంకు చెందిన మహిళలు సోమవారం కలెక్టర్ టీ.ఎస్ దివాకర ను కలిసి మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు మొత్తం సర్వాపురం వారికే కేటాయించారని నలభై కుటుంబాలు గల తమ లాలయిగూడెం ప్రజలను విస్మరించారని కనీసం తదుపరి విడతలో నైనా తమ గూడానికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. తమను కలెక్టర్ ఆఫీస్ వద్దకు తీసుకు వచ్చి తమ సమస్యకు పరిష్కార మార్గం చూపించిన ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పింగళి నాగరాజుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు నవంబర్ 03 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం: కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గారు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 46 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 08, పెన్షన్ 05, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## లంబాడీలను ఎస్టీ జాబితాలో నుండి తొలగించాలి

### ఆదివాసి సంఘాలు



ములుగు నవంబర్ 03 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం ఆదివాసీ అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం మండల కేంద్రంలో లంబాడీలను ఆదివాసీల నుండి తొలగించాలని తెలంగాణ ప్రాంతంలో లంబాడా బంజారాలకు షెడ్యూల్ ట్రైబ్స్ రిజర్వేషన్ నిలుపుదల చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని నినదిస్తూ ధర్నా , ర్యాలీ చేస్తూ ఐటీడీఏ కార్యాలయం ముట్టడింపుకు ప్రయత్నం చేశారు. కాగా పోలీసులు రంగప్రవేశం చేసి వారి ప్రయత్నాలను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ , ఆదివాసి నవనిర్మాణ సమితి అధ్యక్షులు కొరుస నరసింహమూర్తి తదితర ఆదివాసి గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ విజయం : గరిక సుధాకర్



కాప్రా/నవంబర్-2(విజన్ ఆంధ్ర ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ప్రచారంలో భాగంగా గరిక సుధాకర్. ఆధ్వర్యంలో సోమవారం నాడు ఎర్రగడ్డ డివిజన్‌లో హేమావతి కాలనీలో ఎమ్మెల్యే అభ్యర్థికి నవీన్ కుమార్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరు అశోక్, బండ దినేష్, గడ్డం కిరణ్, సాయి ధనుష్, తదితరులు పాల్గొన్నారు.

## కటకం భాస్కర్ గుప్తా కు "కళా బంధు" పురస్కారం



హైదరాబాద్ నవంబర్ 2025 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : అన్ని దానాల కన్నా గొప్ప దానం అన్నదానం అని నమ్మి, ప్రతిరోజు వందలాదిమందికి అన్నదానం చేస్తూ వారి ఆకలిని తీరుస్తూ, ఆశీస్సులు అందుకుంటూ తన వంతు బాధ్యతగా సమాజ సేవ చేస్తున్న ప్రముఖ సేవాతాత్పరుడు సమాజ సేవకుడు, స్ఫూర్తి ప్రదాత, కళారాదకుడు, కళా సేవకుడు, శ్రీ హనుమాన్ ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు అమీర్పేట్, అంతర్జాతీయ వైశ్య సమాఖ్య, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కమిటీ సహ చైర్మన్, డాక్టర్. కటకం భాస్కర్ గుప్తా కు "రాగ రంజని స్వరార్చన" సాంస్కృతిక కళా సేవా సంస్థ, "కళా బంధు" పురస్కారం ప్రదానం చేసి సన్మానించింది. ఆదివారంనాడు హైదరాబాద్ లోని సిటీ కల్చరల్ సెంటర్‌లో రాగ రంజని స్వరార్ధన కళా సేవా సంస్థ వ్యవస్థాపకురాలు ప్రఖ్యాత గాయని, నాగమణి శేఖర్ నేతృత్వంలో నిర్వహించిన "పాటకు పట్టాభిషేకం – సీజన్ 16" కార్యక్రమానికి డాక్టర్. కటకం భాస్కర్ గుప్తాను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి అతిథులు, ప్రముఖుల సమక్షంలో వారి చేతుల మీదుగా అంకితభావంతో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న భాస్కర్ గుప్తా కు "కళా బంధు" బిరుదును ప్రదానం చేసి ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా కటకం భాస్కర్ గుప్తా మాట్లాడుతూ, సేవారంగం కళా రంగం రెండు కళ్ళుగా భావిస్తూ నిస్వార్థంగా ముందుకు సాగుతూ సేవలందిస్తున్న తనను గుర్తించి వివిధ సంస్థల వారు తనకు వందల సంఖ్యలో అవార్డులు అందించారని తెలిపారు. ఈ "కళాబంధు" పురస్కారం తనకు ఎంతో మధురానుభూతిని అందించిందని అలాగే తన బాధ్యతను మరింతగా పెంచిందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'కళా బందు' పురస్కారాన్ని ప్రధానం చేసి తనను ఘనంగా సత్కరించిన రాగ రంజని స్వరార్ధన సంస్థ వారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## నవంబర్ 9న గోపా 44 వ వనభోజనాలు

### డాక్టర్ బండి సాయన్నగౌడ్



ఎల్బీనగర్ (విజన్ ఆంధ్ర )నవంబర్ 03: గౌడ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కార్తీక వనభోజనాల కార్యక్రమం కార్తీక మాసం 9 నవంబర్ ఆదివారం రోజున ఘనంగా నిర్వహిస్తున్నట్టు గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్నగౌడ్ పత్రికా సమావేశంలో వెల్లడించారు. గోపా ఏర్పడి 50 సంవత్సరాల అవుతున్న సందర్భంగా వజ్రోత్సవాలను కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కార్తీక వనభోజనాల సన్నాహక సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించే వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోపా రాష్ట్ర కార్యవర్గాన్ని కోరారు. ఉపాధ్యక్షుడు చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గోప సభ్యత్వాలను విరివిగా పెంచాలని సభ్యులను కోరారు. స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేయాలని గోపా రాష్ట్ర, జిల్లా, మండల, నియోజకవర్గ బాధ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్,కుర్రంల యాదగిరి గౌడ్, ఎల్మకంటి మీరయ్య గౌడ్, మాధు సైదుల్ గౌడ్ పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీ అమలుపరిచే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే మంత్రి జూపల్లి కృష్ణారావు

**అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది**
**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 03: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఎర్రగడ్డ కళ్యాణ్ నగర్ లో అపార్ట్మెంట్ లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించిన తెలంగాణ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని, విద్యావంతుడు, యువకుడు, స్థానికుడు ఉత్సాహంగా పని చేసే వ్యక్తి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంజర్ల సదా శివాయదవ్, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, అనూష,రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, బూత్ కన్వీనర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి




కోరుట్ల ఆర్సీ, అక్టోబర్ 03 ( విజన్ ఆంధ్ర ) : పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మెట్ పల్లి ఆర్డీవో కార్యాలయం ముందు విద్యార్థులు, లెక్చరర్ లు ఆందోళన నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఆర్డీవో కార్యాలయం ముందు విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా స్కాలర్షిప్ రాకపోవడం వల్ల పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని, కాబట్టి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వెంకట కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ.. 20 మంది మృతి




హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర ): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో 18 మంది మృతి చెందారు. బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది.

## మెదక్ డిసిసిబి బ్యాంకు నందు స్వర్ణనిధి డిపాజిట్ పథకం (444 రోజులు) పథకం ప్రారంభం



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 3: తెలంగాణలో ఉన్న అన్ని బ్యాంకులకు దీటుగా ప్రజలకు అందుబాటులో సేవలందించాలని ఉద్దేశంతో మార్కెట్లో ప్రజల సౌకర్యార్థం నవంబర్ నెలలో జరిగే సహకార వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని,మెదక్ డిసిసిబి మేనేజ్మెంట్ వారు బ్యాంకు ఖాతాదారులు అందరికి, ఈ నెల రోజులకు మాత్రమే, కొత్తగా "స్వర్ణనిధి డిపాజిట్" పథకంను 444 రోజులుగాను 7.75% వడ్డీ శాతంతో అందుబాటులోకి తెచ్చినట్లు సిద్దిపేట-2 బ్రాంచ్ మేనేజర్ దేవులపల్లి శ్రవణ్ కుమార్ తెలిపారు. సీనియర్ సిటిజన్స్ కు ఈ పథకం ద్వారా 8.25% అత్యధిక వడ్డీరేటు లభిస్తుందని తెలిపారు. కావున ఖాతాదారులందరు ఈ నెలలో ఇట్టి అవకాశంను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పథకం యొక్క కరపత్రాలనుఖాతాదారులతో పాటు బ్యాంకు సిబ్బంది విడుదల చేశారు.



శేరిలింగంపల్లి, నవంబర్ 3( విజన్ ఆంధ్ర): ఇటీవల గుంటూరు లో జరిగిన ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 8 వ ఇంటర్ డిస్ట్రిక్ట్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 2 బంగారు మరియు 2 సిల్వర్ పథకాలు సాధించిన మాజీ సైనికుడు సీతారామయ్య ను శాలువతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించిన పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ . ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, శర్మ, గుమ్మడి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రాంచందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి,నవంబర్ 3( విజన్ ఆంధ్ర): హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీ లో జరిగిన కార్తీక మాస వనబోజన మహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ దిగ్భ్రాంతి



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో 20 మంది మృతి చెందిన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతమంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం చాలా బాధాకరం అని తెలిపారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్, కేటీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## తీవ్ర విషాదం.. కంటతడి పెట్టిస్తున్న ఫోటో



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ఆంధ్ర ): రంగారెడ్డి జిల్లా మీర్జాగూడలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతోంది. మృతుల్లో 15 నెలల చిన్నారి కూడా ఉంది. తల్లి, బిడ్డ మృతదేహాలను రోడ్డుపై ఉంచిన దృశ్యం హృదయవిదారకంగా ఉంది. ప్రమాదానికి టిప్పర్ అతివేగమే కారణమని సమాచారం. ఘటనా స్థలంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో భీతావహ వాతావరణం నెలకొంది.

## రాష్ట్రపతి, ప్రధాని మోడీ సంతాపం


### మృతుల కుటంబాలకు 2లక్షల సాయం ప్రకటన

న్యూఢిల్లీ,నవంబరు3 (ఆర్ఎన్ఎ): తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

# ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలి

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి.నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా షేక్ పేట్ డివిజన్ లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కీ మద్దతుగా నిర్వహించిన మహా పాదయాత్ర లో రామగుండం నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కందుల సంధ్యా రాణి, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్ జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ ముకేష్ గౌడ్ ,నాంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ కేశవ్ తో కలిసి ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆప్యాయత పలంకరింపులతో ప్రజలు ఘనస్వాగతం పలకగా.. వారి సమస్యలు తెలుసుకుంటూ,కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలను వివరిస్తూ పాదయాత్ర సాగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పట్టకుండా కేవలం అవకాశవాద రాజకీయాలతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎలా మజ్లిస్ నాయకత్వానికి సాగిలా పడుతున్నారో వివరించాను. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పనీ కూడా చేయలేదనీ అన్నారు, ఆరు గ్యారెంటీ లు అని గద్దెనెక్కిన కాంగ్రెస్ ను గద్దె దించాలని ప్రజలను కోరారు. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ది కూడా అదే పరిస్థితి అని



ఆరోపించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చి వేసి నానా ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. తులం బంగారం అని గ్యారంటీ కార్డులు ఇచ్చి ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా,ప్రజల మెడలో ఉన్న గొలుసు కూడా లాక్కుంటున్నారు. ఫ్రీ బస్ అని చెప్పి భార్యకు ఉచితం ఇచ్చి, భర్త నుంచి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి కి పదవి ఇచ్చింది ప్రజలే కానీ ఆయన ప్రజా సేవను మరిచి రాజులా ఫీలవుతున్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ అహంకారానికి చెక్ పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారు, పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో బలహీన వర్గాలపై జులుం చూపిస్తున్నారు. ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదు అన్ని అన్నారు. 420 హామీలు ఇచ్చి మోసం చేశారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్లు కాగితాలకే పరిమితమయ్యాయి. రేవంత్ రెడ్డి ప్రజల సొమ్మును ధర్మకర్త సొత్తుగా భావిస్తున్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలే బుద్ధి చెబుతారు. ఈసారి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ మోసాలకు గట్టి సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని, స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎలప్పుడూ సిద్ధంగా ఉండే బీజేపీ పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశాను. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వరలక్ష్మి ధీరజ్,తిరుపతి, రంగస్వామి , ప్రసాద్, రాజు, యాదయ్య, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ ముఖ్య సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు , స్థానిక నేతలు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## బానోత్ రవిచందర్ గ్రంథాలయ చైర్మన్



ములుగు నవంబర్ 03 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన మాలోత్ యాకరాజు అనారోగ్యంతో చనిపోగా వారి నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి క్వింటాల్ బియ్యం 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. దేవగిరిపట్నం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది రవీందర్ ఇటీవలే గుండెపోటుతో చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం మరియు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అలోత్ దేవ్ సింగ్, ములుగు మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి,సీనియర్ నాయకులు దేవేందర్,దేవగిరిపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్రు,మాజీ సర్పంచ్ ఇన్నారెడ్డి,వంశీ,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవభారతి మండల సమైక్య ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు మార్కెటింగ్ శిక్షణ



ములుగు నవంబర్ 03 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రంలోని నవభారతి మండల సమైక్య కార్యాలయంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14 మార్కెటింగ్ సెంటర్ల నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏపిఎం శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఈ ఆర్ పి డీపీఎం ( ఐ బి) భవాని పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని, సరైన గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు. ఈసారి రైతుల యొక్క వివరాలను ఐరిష్ ద్వారా స్కాన్ చేయడం జరుగుతుందని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా రైతుల వివరాలు ట్యాబ్ ఆపరేటర్లు నమోదు చేయాలని సూచించారు. కమిటీ సభ్యులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. అనంతరం ధాన్యం కొనుగోలు సంఘాల నిర్వాహకులకు ఐరిష్ కెమెరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సి.ఆర్.పి అనూష, సీసీలు లక్ష్మి, సునీత, విజయ, విజయలక్ష్మి, మండల సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులు పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

కడప,నవంబర్ 3 (విజన్ ఆంధ్ర):- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సభ భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లా అధికారులు పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం అందించాలన్నారు. ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులతో



పీజిఆర్ఎస్ పెండింగ్ అర్జీల పై సమీక్ష చేశారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.
1) కొండాపురం మండలం చౌటుపల్లి గ్రామానికి చెందిన వెంకట నాగలక్ష్మి అని నేను అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సూపర్వైజర్ గా పని చేస్తున్నానని ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించారని,నాకు ఎంఏ బీఈడీ క్వాలిఫికేషన్ ఉన్నందున ఏదైనా కాంట్రాక్ట్ ప్రాధిపథకన టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. 2) చిమ్మామియా పేటలోని అబ్దుల్ రౌఫ్ ఐడియల్ గ్లోబల్ స్కూల్ నందు మా ఇద్దరి కూతుర్లను చేర్పించామని కొన్ని అనివార్య కారణాలవల్ల స్కూలు మార్చడం జరిగిందని కానీ వారు టీసీ ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారని, డీఈవో చెప్పిన టీసీ ఇవ్వడంలేదని, మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని టీసీ ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి,జడ్పీ సీఈఓ ఓబులమ్మ, మెప్మా పీడీ కిరణ్ కుమార్,డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం రోజున ఘోర ఆర్టీసీ బస్సు ప్రమాదం..

### 20మంది మృతి.... అక్కడ బంధువుల గుండెలు పగిలేలా ఆర్తనాదాలు..



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర ): రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటి వరకు 20మంది మృతి చెందారు. చేవెళ్ల మం. మీర్జాగూడలో తాండూరు డిపో బస్సును కంకర లోడ్తో వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమై కంకర ప్రయాణికులపై పడింది. దీంతో ప్రయాణికులు కంకరలో కూరుకుపోయారు. జేసీబీ సాయంతో వారిని బయటకు తీశారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.

# రంగారెడ్డి ప్రమాదం.. రేవంత్, పొన్నం కీలక ఆదేశాలు..



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర ) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్? రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. మరోవైపు... మీర్జాగూడలో ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన సంబంధించి వివరాలు, కారణాలపై ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో మాట్లాడారు. అలాగే, క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు మంత్రి పొన్నం సూచించారు. ఆర్టీసీ అధికారులు ఘటన స్థలానికి వెళ్లాలని మంత్రి ఆదేశించారు. ఇదిలా ఉండగా.. మీర్జాగూడ వద్ద తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 18 మంది మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వీరిలో ఎక్కువగా విద్యార్థులు, ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు హైదరాబాద్లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్జామ్ అయింది. చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

## గంజాయి ముఠా పట్టివేత


### ద్విచక్రవాహనాలు తనిఖీలో పట్టుబడ్డ ముఠా

మహబూబ్నగర్,నవంబర్3 : దాడులు చేస్తున్నా గంజాయి తరలింపు ఆగడం లేదు. వరుసగా పలు జిల్లాల్లో గంజాయి రవాణా సాగుతూనే ఉంది. తాజాగా నారాయణపేట జిల్లాలో అంతరాష్ట్ర గంజాయి ముఠా పట్టుబడింది. ఈ ముఠాను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు నారాయణపేట జిల్లా ఎస్పీ వెల్లడించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వినీత్ మీడియాకువివరించారు. కృష్ణ మండల పోలీసులు కున్సి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్రవాహనాలపై అనుమానాస్పదంగా వెళ్తున్న వారిని తనిఖీ చేశారు. వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని ఇచ్చిన సమాచారంతో కృష్ణ మండలం రైల్వేస్టేషన్లో మరో 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న వారితో పాటు ఓ మహిళ, మరో తొమ్మిది మందిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో గంజాయి విక్రయిస్తున్న వారు, సేవిస్తున్న వారు ఉన్నారన్నారు. వారందరూ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించినట్లు చెప్పారు. ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు, తీసుకున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. గంజాయి వాడినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భౌరంపేటలో ఘనంగా ఉమా రామలింగేశ్వర ఆలయ పునఃప్రతిష్ఠ

## పాల్గొన్న బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

దుండిగల్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని భౌరంపేట గ్రామంలో శ్రీ గణేశ, సుబ్రహ్మణ్య సహిత మరకత ఉమా రామలింగేశ్వర దేవాలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, దేవాలయ దర్శనం మనసుకు ఆధ్యాత్మిక శాంతి, కార్యసిద్ధి, విజయాన్ని ప్రసాదిస్తుందని



తెలిపారు. నీటితో అభిషేకం చేసినంత మాత్రాననే వరాలనిచ్చే దైవం ఉమా రామలింగేశ్వర స్వామి అని, ఆయన కరుణ కటాక్షాలు ప్రజలందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ పునఃప్రతిష్ఠతో గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొని భక్తుల హృదయాల్లో భక్తి భావాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## తుపాన్ బాధితులకు బియ్యం పంపిణీపై ఆందోళన

కాకినాడ,నవంబర్3 : తుఫాను సమయంలో నష్టపోయిన తీర ప్రాంత వాసులను కులాలవారీగా విభజించి రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారని ఆరోపిస్తూ ? పలువురు మూలపేట రేషన్ షాప్ ల వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. కొంతమంది కులస్తులకు 50 కేజీలు అందిస్తుండగా ఎస్సీ, శెట్టిబలిజ, యాదవ కులస్తులకు 25 కేజీల బియ్యం మాత్రమే అందివ్వడం దారుణమని వాపోయారు. తుఫాను సమయంలో పునరావాస కేంద్రాల్లో కులాలతో సంబంధం లేకుండా తరలించారని, అదేవిధంగా ఉచిత రేషన్ కూడా వ్యత్యాసం లేకుండా అందివ్వాలని అధికారులను కోరుతున్నారు. ఈ ధర్నాలో కాకాడ లాజర్, వీరబాబు, రవికుమార్, సవరం వీరబాబు, సుబ్బారావు, రాజు, గండేపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# చేప పిల్లల జార విడుత కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు లో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలు




మేడ్చల్ మల్కాజిగిరి, (విజన్ ఆంధ్ర) మల్కాజిగిరి నవంబర్ 3 : పారదర్శ కంగా నిర్వహిస్తున్న చేప పిల్లల జారవిడుత కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మంత్రి, సచివాలయం నుండి చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాకటి శ్రీహరి మాట్లాడుతూ... పార్టీలకతీతంగా స్థానిక ప్రజాప్రతినిధులతో చేప పిల్లల జారవిడుత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. రాష్ట్రమంతటా ఈ నెల 20 తేది వరకు ఈ చేప పిల్లల జారవిడుత కార్యక్రమం పూర్తి కావాలన్నారు. అందుకు జిల్లా మత్స్య శాఖాధికారులతో కలిసి కలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం టి-మత్స్య ఆప్ ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. దీనికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పెంపకమే కాకుండా ఉత్పత్తి కూడా అత్యంత ప్రాధాన్య మైనదన్నారు. వరి సాగులో దేశంలోనే తెలంగాణా ముందున్నట్లుగా చేపల పెంపకం, ఉత్పత్తిలో కూడా ముందుండేలా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టరు చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ స్థలాలలో, జలాశయాల పరిసరాలలో ఫిష్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో కూడా చేపలు అందించే ఆలోచన లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. చేపల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా చేపల రైతులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖాధికారి సుకీర్తన, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను బండారి లక్ష్మారెడ్డి

## ఉష్కామల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి



కాప్రా/నవంబర్-02(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఉప్పల్ నియోజక వర్గంలోని ప్రతి కాలనీఅభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని కాప్రా చెరువు అలుగు నుంచి ఎల్లారెడ్డి గూడ వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులతో పాటు శ్రీ సాయి శివనగర్ ఆర్టీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో మౌనిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటని తెలిపారు. కాలనీలో ఉన్న రహదారులు, డ్రైనేజ్ సమస్యలను గురించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల సూచనలను పరిగణలోకి తీసుకొని సంబంధిత అధికారులతో కలిసి త్వరితగతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం. ప్రజలకు అవసరమైన ప్రతిభివృద్ధి పనికి నిరంతరం శ్రమిస్తాను. అని ఎమ్మెల్యే చెప్పారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఉష్కామల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్ ప్రతినిధులు, స్థానిక వాసులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 7న దివ్యాంగుల ప్రజావాణి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో : ఈనెల 7న దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమాన్ని మహబూబ్నగర్ తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులు వెసుల బాటు కోసం ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే ప్రత్యేక ప్రజావాణిని శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయము , మహబూబ్ నగర్ అర్బన్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నము 3.00 గంటల నుండి 5.00 గంటల వరకు నిర్వహిస్తారు, జిల్లాలోని దివ్యాంగులు వయోవృద్ధులు అవకాశాన్ని నియోగించుకోగలరని కలెక్టర్ తెలిపారు.

# వక్క సాగుకు శ్రీకారం చుట్టి, మార్గదర్శిగా మారిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**పామాయిల్. కొబ్బరి తోటల్లో అంతరపంటగా వక్కసాగు**
**క్వింటా ధర 35 నుంచి 45 వేలు.**
**వక్కసాగులో కర్నాటక.కేరళ...అస్సాం ముందు వరుసలో**
**తెలంగాణ లో వక్కసాగుతో రైతాంగానికి మార్గదర్శిగా మారిన మంత్రి తుమ్మల.**



ఖమ్మం బ్యూరో, నవంబర్ 3 ( విజన్ ఆంధ్ర ): .వక్కను తమలపాకులో పాన్ గా తింటారు. ఇంతకీ వక్క సాగు ఎలా మొదలైంది..?.మన దేశంలో వక్క సాగు ఎప్పటినుంచి సాగులో ఉంది.?వక్క సాగులో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాలు ఏవీ.?వక్క సాగుతో రైతాంగం కు లాభాల పంట నిజమేనా?తెలంగాణ లో వక్క సాగుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఎలా శ్రీకారం చుట్టారు?పామాయిల్ కొబ్బరి తోటల్లో అంతరపంటగా వక్క సాగు రైతాంగంకు ఎలా అదనపు లాభాలు పండిస్తుంది.?ఆధునిక సాగు పద్ధతుల్లో అంతరపంటల సాగుతో రైతాంగానికి మంత్రి తుమ్మల ఎలా మార్గదర్శిగా మారారు?

వక్క సాగు పై ప్రత్యేక కథనం : వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పరిచయం అక్కర్లేని పేరు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రిగా ఉన్న తుమ్మల రాజకీయాల్లోనే కాదు వ్యవసాయ రంగంలో లక్షలాది రైతుల తలరాత మార్చే ఆధునిక వాణిజ్య పంటల సాగుకు బాటలు వేసి రైతాంగంకు మార్గదర్శిగా మారారు. పామాయిల్ సాగుకు బాటలు వేసి యావత్ తెలంగాణలో పామాయిల్ సాగు విస్తరణలో తనదైన ముద్ర వేసిన తుమ్మల.. పామాయిల్ కొబ్బరి తోటల్లో అంతర పంటల సాగులో వక్క సాగుకు శ్రీకారం చుట్టారు దమ్మపేట మండలంలో గల తన వ్యవసాయ క్షేత్రం లో వక్క సాగు చేపట్టారు తుమ్మల.

ప్రస్తుతం కాపు రావడంతో రైతాంగం తుమ్మల సాగు చేస్తున్న వక్క సాగుపై ఆసక్తి గా ఉన్నారు.

వక్క మొక్క ఇది అరేకేసి కుటుంబానికి చెందిన తాటి చెట్టు జాతి. వక్క ను అరేకా గింజలుగా పిలుస్తారు. ఇది మన దేశ పంట కాదు. మలేషియా ఫిలిప్పిన్స్ దేశాల్లో మొదట సాగు మొదలైంది. మన దేశంలో వేద కాలం నుంచి వక్క సాగు ఉన్నట్లు ఆధారాలున్నాయి. ఆగ్నేయాషియా నుంచి వక్క సాగు భారతదేశానికి చేరినట్లు చరిత్ర ఉంది. భారతీయ ఆయుర్వేద గ్రంధాలు అరేకా గింజలను సాంప్రదాయ ఔషదంగా వినియోగం ఉంది.

మన దేశంలో అత్యధికంగా వక్క సాగు చేస్తున్న రాష్ట్రం కర్నాటక. 218 హెక్టార్లలో వక్క సాగులో కర్నాటక మొదటి స్థానంలో ఉండగా కేరళ లో వంద హెక్టార్లు అస్సాం 68 హెక్టార్లులి లిమేఘాలయం 17 హెక్టార్లు దేశ వ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 500 హెక్టార్లలో వక్క సాగులో ఉంది. యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ లెక్కల ప్రకారం అరేకా వక్క గింజల ఉత్పత్తిలో మన దేశం మొదటి స్థానంలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తిలో మన దేశ వాటా 54 శాతం ఉంది. వక్క సాగుకు కర్నాటక శివమొగ్గ ప్రసిద్ది చెందింది. వక్క మొక్క జీవిత కాలం 60 నుంచి వంద ఏళ్లు ఉంటాయి. నాటిన నుంచి ఫలాలు ఇవ్వడానికి నాలుగు ఏళ్ల నుంచి ఎనిమిది ఏళ్లు సమయం పడుతుంది. వక్క చెట్టు ఒకే కాండం మాదిరి 30 మీటర్లు వరకు పెరుగుతుంది. గింజను కలిగిన పండు నారింజ రంగులో గుడ్డు లేదా ఓవల్ ఆకారంలొ ఉంటుంది. వక్క పంట సిరులు కురిపిస్తుంది. ఎకరాకు పది క్వింటాల వరకు దిగుబడి ఉంటుంది. క్వింటా ధర 45 వేల వరకు ఉంది. ఎకరాకు నాలుగైదు లక్షలు ఆదాయం ఉంటుంది. వక్క మొక్క ఒక మొక్క నాలుగు నుంచి 7 కేజీల వరకు ఉత్పత్తి ఇస్తుంది. ఎకరాలో 400 మొక్కలు సాగు చేయోచ్చు. వక్క ఔషధ ప్రయోజనాలు చూస్తే ల్యాకో డెర్మా...కుష్టు...దగ్గు పిట్స్ ఒబేసిటీ లో వినియోగిస్తారులి. కర్నాటక లో వక్క సాగు గూర్చి తెలుసుకున్న తుమ్మల తన వ్యవసాయ క్షేత్రంలో పామాయిల్ సాగులో అంతరపంటగా వక్క సాగు కు శ్రీకారం చుట్టారు. తుమ్మల వక్క సాగు విషయం తెలిసిన మిగతా పామాయిల్ రైతులు అంతర పంటగా వక్క సాగు పై ఆసక్తిగా ఉన్నారు. ఒక్క సారి వక్క మొక్క నాటితే అరవై నుంచి వంద ఏళ్లు దిగుబడులతో రైతాంగంకు అదనపు లాభాలు. ఎకరాలకు నాలుగైదు లక్షల ఆదాయం ఉండటంతో రైతాంగం వక్క సాగు పై మక్కువ గా ఉన్నారు. పామాయిల్ సాగు కు బాటలు వేసి లక్షల మంది రైతుల తలరాత మార్చిన తుమ్మల తన సొంత వ్యవసాయ క్షేత్రంలో ఆధునిక పద్దతుల్లో వాణిజ్య పంటల సాగుకు శ్రీకారం చుట్టి ఆ పంటల సాగు విజయవంతం అయ్యాక మిగతా రైతులను ప్రోత్సహిస్తూ రైతాంగంకు మార్గదర్శిగా మారారు వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మ.రైతుగా పామాయిల్ సాగు.. అంతరపంటలుగా కోకో....వక్క....జాజికాయ సాగు కు శ్రీకారం చుట్టి రైతాంగానికి వాణిజ్య పంటల సాగుకు బాటలు వేసి సిరులు కురిపించే సాగుతో రైతాంగం తలరాత మార్చారు తుమ్మల. వ్యవసాయ శాఖా మంత్రిగా ఉన్న తుమ్మల వ్యవసాయ రంగంలో ఆధునిక పంటల సాగుకు బాటలు వేస్తూ తెలంగాణ రైతాంగం కష్టాలు కడగండ్లు లేని సిరులు కురిపించే పంటల సాగుకు బాటలు వేస్తున్న మంత్రి తుమ్మల పై రైతాంగం ప్రశంసలు కురిపిస్తున్నారు.

# చేవెళ్ల ప్రమాదం.. ముగ్గురు అక్కాచెల్లెళ్లు స్పాట్‌లోనే...




హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర ): రంగారెడ్డి, నవంబర్ 3: చేవెళ్ల బస్సు ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఉదయాన్నే ఉద్యోగాలు, చదువులు, ఇతర పనుల నిమిత్తం బస్సు ఎక్కిన వారికి అదే చివరి ప్రయాణం అయ్యింది. ఏం జరిగిందో తెలిసే లోపే అనేక మంది ప్రాణాలను కోల్పోయారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 19 మంది మృత్యువాతపడ్డారు. ఇదిలా ఉండగా.. బస్సు ప్రమాద ఘటన ఓ కుటుంబంలో పెను విషాదాన్ని నింపింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెళ్లు ఈ దుర్ఘటనలో మృతి చెందారు. ఈరోజు (సోమవారం) ఉదయం ముగ్గురు అక్కా చెల్లెళ్లను కన్న తండ్రి స్వయంగా బస్టాప్‌లో దింపి వెళ్లాడు. తండ్రికి చిరునవ్వుతో బాయ్ చెప్పిన ఆ సోదరీమణులకు అదే ఆఖరి ప్రయాణం అని తెలీదు. ఎంతో సంతోషంగా బస్సు ఎక్కి ప్రయాణం సాగించారు. కానీ అంతలోనే బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కాచెల్లెళు స్పాట్‌లో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు అక్కడకు చేరుకుని తమ బిడ్డల కోసం ఆరా తీయగా.. వారు చనిపోయినట్లు తెలియడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు. మృతులు సాయిప్రియ, తనుషా, నందినిగా గుర్తించారు. ఈ ముగ్గురు కూడా హైదరాబాద్‌లోని కాలేజీల్లో బీటెక్ మూడు, బీటెక్ రెండవ, మొదటి సంవత్సరం చదువుతున్నారు. వీరి తండ్రి డ్రైవర్. గత నెలలోనే పెద్ద కుమార్తె వివాహం జరిపించాడు. ఎంతో సంతోషంగా ఉన్న సమయంలో మిగిలిన ముగ్గురు బిడ్డలు ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తండ్రి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. 'మా పిల్లల్ని మాకు తిరిగి ఇప్పించండి' అంటూ ఆ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు అక్కడి వారిని కంటతడి పెట్టిస్తోంది

# కార్తీక సోమవారంతో పంచారామాల్లో భక్తుల రద్దీ

విజయవాడ,నవంబర్3 : కార్తిక సోమవారం సందర్భంగా తెలుగు రాష్టాల్లోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే ఆలయాలకు భక్తులు బారులు తీరారు. పంచారామాలకు భారీగా భక్తులు తరలివచ్చారు. విజయవాడ దుర్గా ఘాట్ వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో ప్రమిదలు వెలిగించి, అభిషేకాలు నిర్వహించారు. దీంతో అంతటా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఆలయాలకు పోటెత్తారు. తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో.. పంచారామాల్లో భక్తులు భారీగా తరలివచ్చారు. అలంపూర్ ఆలయాల్లో..జోగులాంబ ఆలయంలో భక్తులు శివుడి అభిషేకంలో పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి, కామారెడ్డి జిల్లా బీర్కూర్, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో. ఏలూరు జిల్లా పోలవరం మండలం పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలో ఉన్న భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో.. బాపట్ల జిల్లా చినగంజాంలో..పల్నాడు జిల్లాలో అమరేశ్వర ఆలయానికి భారీగా తరలి వచ్చిన పంచారామాల భక్తులు అభిషేకాలు నిర్వహించారు. యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు పూజలు చేసారు. శ్రీశైలం, మహానంది వంటి పుణ్యక్షేత్రాల్లోనూ భక్తుల తాకిడి పెరిగింది.

# ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు

రంగారెడ్డి,నవంబరు3 : చేవెళ్ల సమీపంలో 19 మందిని కబళించిన రోడ్డు ప్రమాదం..పలు కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. ఇద్దరు చిన్నారులకు తల్లిద్రండులను దూరం చేసి అనాథలుగా మార్చింది. ఈ ప్రమాదంలో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్‌కు చెందిన భార్యాభర్తలు బండప్ప, లక్ష్మి మృతి చెందారు. దీంతో వారి కుమార్తెలు భవాని, శివలీల ఒంటరిగా మిగిలిపోయారు. తల్లిదండ్రుల మృతితో చిన్నారులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ప్రమాదంలో ఓ బాలుడి తల్లి చనిపోగా తండ్రికి గాయాలయ్యాయి. బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. గచ్చిబౌలిలో చదువుకుంటున్న ఓ యువతి ప్రమాదంలో చనిపోవడంతో వారి కుటుంబసభ్యులు బోరున విలపించారు. ఆదివారం సెలవు కావడంతో ఇంటికి వచ్చిందని.. తిరిగి వెళ్లేటప్పుడు ఈ ప్రమాదం జరిగిందని కన్నీరుమున్నీరయ్యారు.

# నడుములోతు కంకరలో కూరుకుపోయిన టీచర్ హుటాహుటిన నిమ్స్‌కు తరలింపు

రంగారెడ్డి,నవంబరు3 : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. కంకర లోడు ఒక్కసారిగా బస్సుపై పడిపోవడంతో పలువురు మృతిచెందారు. మరికొందరు కంకర కింద కూరుకుపోయి తీవ్రగాయాలతో నరకయాతన అనుభవించారు. తోల్కట్టలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మ్యాథ్స్ కాంట్రాక్ట్ టీచర్‌గా పనిచేస్తున్న జయసుధతో పాటు మరికొందరు నడుములోతు కంకరలో ఇరుక్కుని బయటకు రాలేకపోయారు. కేరెల్లి గ్రామానికి చెందిన జయసుధ వికారాబాద్‌లో బస్సు ఎక్కారు. ఆమెతో పాటు మరో నలుగురు ఉపా ధ్యాయులూ అదే బస్సులో రావాల్సింది.

# మనకు చట్టాలు,కోర్టులు,రాజ్యాంగం..

## అన్నీ పకడ్బందీగా ఉన్నా వాటిపట్ల అవగాహన మాత్రం చాలా తక్కువ




హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర ): కొంత మంది పిల్లలకు,పెద్దవాళ్లకు కూడా సినిమా హీరోలు పాటలు, ప్రకటనలంత వివరంగా,విస్తృతంగా ఈ హక్కుల వివరాలు తెలియవు. అందుకే అనేక సందర్భాల్లో అందుబాటులో ఉన్న "న్యాయం" కూడా మనకు "అందని ద్రాక్షలా" కనబడుతుంది. ఉన్నత చదువులు చదివిన కూడా కొంత మందికి తెలియని "కొన్ని" హక్కులు M.R.P అంటే మాక్సిమమ్ రిటైల్ ప్రైస్ ప్యాకింగుల మీద కనిపించే ఈ "ధరని" కచ్చితంగా చెల్లించాలని అమ్మకందారులు చెబుతుంటారు. కానీ అది ''నిజం'' కాదు. వినియోగదారుడికి ఈ ధరపై "బేరమాడే" హక్కు ఉంది. మరొక విషయం అమ్మకం దారుడు ఈ ధరను దాటి ఎక్కువ వసూలు చేయకూడదు. కొన్న వస్తువు సరిగ్గా లేకపోతే, లేదా సేవా లోపం జరిగితే "నష్టపరిహారం" కోసం వినియోగదారుల "ఫోరంలో కేసు" వేయవచ్చు. అవసరం ఉన్నా పోలీస్ స్టేషన్‌కి వెళ్లకూడదనుకున్న మహిళలు, ఈ మెయిల్ ద్వారా "ఫిర్యాదు" చేయవచ్చు. ఒక కేసులో "నిందితుడైన" వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో నేరాన్ని "అంగీకరించినా,అతని అనుమతి లేకుండా ఆ "అంగీకారాన్ని" పోలీసులు "కోర్టులో" వెల్లడించకూడదు. మహిళలను "అరెస్టు" చేసి పోలీస్ స్టేషన్‌కి తీసుకువెళ్లే ప్రక్రియ అంతటిలో మహిళా పోలీసులే ఉండాలి. సూర్యాస్తమయం తరువాత మహిళలను అరెస్టు చేయకూడదు. రాత్రి వేళలలో మహిళలను పోలీస్ స్టేషను లో ఉంచకూడదు వారెంటు లేకుండా సోదా చేయకూడదు!!: రేప్,లైంగిక వేధింపులకు గురైన మహిళలకు తమ పేరుని,ఉనికిని వెల్లడించకుండా ఉండే "హక్కు" ఉంది. స్టేట్‌మెంట్ తీసుకోవడానికి వారిని "బలవంతంగా" పోలీస్ స్టేషన్‌కి పిలిచే అధికారం పోలీసులకు లేదు. అరెస్ట్ అయనవారికి "ఎందుకు" అరెస్ట్ అయ్యారో తెలుసుకునే హక్కు, సమీప భందువు,స్నేహితునికి సమాచారమిచ్చే హక్కు,న్యాయవాదిని నియమించుకునే హక్కు ఉంది. న్యాయపరమైన "ఖర్చులను" భరించలేని స్థితిలో ఉంటే "ఉచితంగా" న్యాయసహాయం పొందే "హక్కు" ఉంది. ఉద్యోగిని "గర్భవతి" అయి ఉంటే,ఆమె శక్తికి "మించిన" పనిని అప్పగించకూడదు. గర్భవతులకు ప్రసూతి సెలవుని పొందే హక్కు ఉంది. సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు ఉంది. కొడుకులతో పాటు "కూతుళ్లకు" సమానంగా వారసత్వపు "హక్కులు" ఉంటాయి.!! ఏవ్యాపారమైనా యే వృత్తినైనా ఎక్కడైనా ఏ ప్రాంతమైన నిర్వహించుకునే "హక్కు" ఉంది. ఏ మతమైనా ఎంచుకునే హక్కు,ఏ దేవుడినైనా ఆరాధించే హక్కు ఓటేసే హక్కు,ఎలక్షన్ లలో నిలబడే హక్కులూ ఉన్నాయి! 6నుండి 16ఏళ్ల పిల్లలకు "ఉచిత విద్య"ని పొందే "హక్కు" ఉంద లంచం,కట్నం అడగడం ఎంత "నేరమో" "ఇవ్వడమూ" అంతే నేరం.

తమని తాము పోషించుకోలేని పరిస్థితిలో ఉన్న, విడిగా ఉండే భార్యా పిల్లలు తల్లిదండ్రులు మతాలకతీతంగా crpc 125 కింద "మెయింటనెన్స్" కోరవచ్చు. బాలలను పనికి పెట్టుకుంటే నేరం ఇలా ఎన్నో .!!

చట్టాలు తెలియకపోవడం వలన "నేరం" చేశామంటే కుదరదు. అలాంటి సందర్భాల్లోనూ "శిక్ష" తప్పనిసరి.

# ఆదర్శంగా నిలిచిన మండల విద్యాశాఖ అధికారి ఇమ్మాన్యూయేలు

**పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మండల ఎంఈఓ**
**విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలి : ఎంఈ ఓ**




కొల్లాపూర్ నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల పరిధిలోని యుపిఎస్ మల్లేశ్వరము, ఎంపీపీ ఎస్ వెముకల్, యంగంపల్లి, యుపిఎస్ మాధవరావ్ పేట మొదలవు పాఠశాలలను సోమవారం కొల్లాపూర్, పెంట్లవెల్లి,మండల విద్యాశాఖ అధికారి పి, ఇమ్మాన్యూయేలు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముందు పాఠశాలల యొక్క విద్యార్థుల పర్ఫామెన్స్ ను 3.4.5 6.7. తరగతులను అయిన విద్యార్థుల యొక్క తరగతి పాటల నుండి ప్రశ్నలను అడిగారు. అలాగే విద్యార్థుల పాఠ్యపుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థుల, ఉపాధ్యాయుల యొక్క హాజరు శాతము రికార్డులను , మిడ్ డే మిల్ రిజిస్టర్లను పాఠశాలకు చెందిన ఇతర రిజిస్టర్ లను పరిశీలించి, విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా సక్రమంగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన



ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యా బోధన ఉండాలని ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. విద్యార్థుల మిడ్డే మీల్స్ ను పరిశీలించి, విద్యార్థులకు వేడి భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సీఆర్పీలు విద్యార్థులు ఉన్నారు.

# పేదలపై ప్రతాపం... పెద్దలపై మౌనం!

**అరికెపూడి గాంధీ కుటుంబం ఆక్రమించిన 11 ఎకరాల భూమిపై హైడ్రా నిర్లక్ష్యం**
**"పెద్దల పాలిట రక్షకులు... పేదల పాలిట భక్షకులు" : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తీవ్ర వ్యాఖ్యలు**



కుతుబుల్లాపూర్, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర):హైడ్రా అధికారులు పేదల ఇళ్లను కూల్చడంలో అత్యుత్సాహం, పెద్దల అక్రమా లను మాత్రం కనికరంగా చూస్తున్నారని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకా నంద్ తీవ్రంగా విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామంలోని సర్వే నంబర్ 307లో ఉన్న ప్రభుత్వ భూములను సందర్శించారు. ఈ ప్రాంతంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన కుటుంబ సభ్యుల పేరుతో 11 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు.

హైడ్రా తీరుపై మండిపాటు : ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లా డుతూ, "పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయమా?" అని ప్రశ్నించారు. 307 సర్వే నంబరులో పేదల 270 ఇళ్లను కూల్చిన హైడ్రా అధికారులు, గాంధీ కుటుంబం నిర్మించిన బారికేడ్లను మాత్రం మళ్లీ పున ర్నిర్మాణం చేసుకునేందుకు అవకాశం ఇస్తే సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. "హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చి, అదే ప్రభుత్వ భూములను పెద్దలకు కట్టబెడుతున్నారు. పెద్దల పాలిట రక్షకులు, పేదల పాలిట భక్షకులుగా వ్యవహరిస్తున్నారు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కాంగ్రెస్ పాలనలో ద్వంద్వ నీతి : ఈ మేరకు బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభు త్వం పేదల ఇళ్లను కూల్చడంలో దురహంకారం ప్రదర్శిస్తూనే, పెద్దల అక్రమాలకు ఆశ్రయం కల్పిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరికె పూడి గాంధీ కుటుంబానికి చెందిన 11 ఎకరాల భూముల విలువ సుమారు రూ.1100 కోట్లు ఉంటుందని, పార్టీ మారినందుకు నజరానాగా ఈ భూములను కట్టబెట్టారని ఆరోపించారు.

ప్రభుత్వానికి హెచ్చరిక -భూములు స్వాధీనం చేసుకోవాలి: ప్రభుత్వం వెంటనే గాంధీ కుటుంబం ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని, అదే ప్రదేశంలో పేదలకు ఇళ్లను కట్టివ్వాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పేదల వ్యతిరేక నిర్ణయాలను గమనించి, ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

బిఆర్ఎస్ సీనియర్ నాయకుల సందర్శన : ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ , శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి , మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, సునీత లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కూకట్పల్లి, శేరిలింగంపల్లి, కుతుబుల్లాపూర్ నియోజకవర్గాల బిఆర్ఎస్ నాయకులు భారీగా హాజరయ్యారు.

# ఆర్ఎంపీ క్లినిక్లకు ఎంబీబీఎస్ సర్టిఫికెట్లు!

**గ్రేటర్ హైదరాబాద్‌లో విచ్చలవిడిగా నిర్వహణ**
**చదివిన కోర్సు ఒకటి..చేసే ప్రాక్టీస్ మరొకటి!**
**ఉన్నతాధికారులకు ఫిర్యాదుల వెల్లువ**
**మెడికల్ కౌన్సిల్ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు..**
**క్లినిక్‌లకు గ్రేటర్ హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్. రోజుకో చోట, గల్లికో క్లినిక్ వెలుస్తుండటం గమనార్హం.**




హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర ): ఇక్కడ పని చేసేవారికి చదివిన కోర్సుతో సంబంధం లేకుండా ఉంటోంది. ఒక కోర్సు చదివి.. మరో కోర్సుపై ప్రాక్టీస్ చేస్తున్న పరిస్థితి నెలకొంది. నగరంలో సగానికిపైగా క్లినిక్‌లలో ఇలాంటి వ్యవహారమే నడుస్తో ంది. దొరికితే దొంగ.. దొరక్కపోతే దొర అనే తరహాలో పరిస్థితులు ఉన్నాయి. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నా.. పెద్దగా ఫలితం లేకపోగా.. వరుసగా తెలంగాణ వైద్య మండలి చేస్తున్న తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

విచ్చలవిడిగా క్లినిక్‌లు : హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి మెదక్ ,జిల్లా లొ విచ్చలవిడిగా క్లినిక్‌లు వెలుస్తున్నాయి. చవివిన కోర్సు ఒకటైతే ప్రాక్లీస్ మరో కోర్సుపై చేస్తున్నారు. ఓ డాక్టర్ నగరంలో న్యూరాలజీ క్లినిక్ పేరిట వైద్యం అందిస్తున్నారు. ఈ డాక్టర్ ఎండీ బయోకెమిస్ట్రీ కోర్సు పూర్తి చేసినట్టు తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్టర్ అయ్యి ఉంది. కానీ న్యూరాలజీ క్లినిక్‌ను నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధిం చిన కోర్సు, కనీసం జనరల్ మెడిసిన్ వంటి పీజీ కోర్సులేవీ వారు చేయలేదు. యథేచ్ఛగా న్యూరాలజీ పేషెంట్లకు చికిత్స అందించేస్తున్నారు. పైగా వారు పని చేసే ప్రదేశంలో డిస్ ప్లే బోర్డులో పీజీడీజీఎమ్ (జీరియాట్రిక్స్) అని పొందు పర్చడం గమనార్హం. ఈ పీజీ కోర్సుతో సూపర్ స్పెషాలిటీ విభాగంలో న్యూరాలజీకి చికిత్స చేయడం నిబంధనలకు విరుద్ధం. మెడికల్ గైడ్‌లైన్స్ ప్రకారం తాము చదివిన కోర్సు, చేసే చికిత్సకు సంబంధించిన స్పష్టమైన బోర్డును వారు పని చేస్తున్న ప్రదేశాల్లో ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. ఈవేమీ జరగడం లేదు. ఇలాంటి క్లీనిక్స్‌పై ఇప్పటికే ఆయా జిల్లాల డీఎంఅండ్ హెచ్‌వోలకు ఫిర్యాదులు కూడా అందినట్టు సమాచారం. కోర్సుకు, చికిత్సకు సంబంధం లేదు. మెడికల్ కౌన్సిల్ తనిఖీల్లో అధికారులకు విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నగరంలోని కొన్ని ప్రయివేటు క్లీనిక్‌లలో అర్హత లేని డాక్టర్లు వైద్యం అందిస్తుండగా, మరికొన్ని చోట్ల కోర్సుకు, అందిస్తున్న చికిత్సకు అసలు సంబంధం ఉండటం లేదని తేలింది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 550 హాస్పిటల్స్‌పై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా.. అందులో సింహభాగం గ్రేటర్ నుంచే ఉండటం గమనార్హం. ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న క్లీనిక్స్‌కు అనుమతి కోసం కొందరు ఎంబీబీఎస్ డాక్టర్లు వారి సర్టిఫికెట్లను రెంటుకు ఇస్తున్నారు. ఇలా ఆర్ఎంపీకి ఎంబీబీఎస్ వైద్యులు సహకరించడం రూల్స్ బ్రేక్ చేయడమే అవుతుంది. ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని ఓ క్లీనిక్‌లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం తనిఖీలు నిర్వహించగా.. అర్హత లేని ఆర్ఎంపీపై ఎన్ఎంసీ యాక్ట్ 34, 54 ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, సహకరించిన ఎంబీబీఎస్ డాక్టర్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. కొన్ని రోజుల నుంచి మెడికల్ కౌన్సిల్ తనిఖీలు నిర్వహిస్తున్నా.. కొన్ని క్లీనిక్స్‌కు ఎలాంటి భయం లేకుండా పోయింది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనే తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి.

వెలుగులోకి విస్తుపోయే నిజాలు: గ్రేటర్ హైదరాబాద్‌లో చాలా మంది ఎంబీబీఎస్ వైద్యులు ఆర్ఎంపీల క్లీనిక్‌లకు అనుమతుల కోసం వారి సర్టిఫికెట్లను అద్దెకు ఇస్తున్నట్టు మెడికల్ కౌన్సిల్‌కు ఫిర్యాదులు అందుతున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఇలాంటి క్లీనిక్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఒక కోర్సు చేసి మరో విభాగానికి సంబంధించిన వైద్యం అందిస్తుండటంతోపాటు సూపర్ స్పెషాలిటీ చికిత్స ఇవ్వడం గమనార్హం. ఇలాంటిది అత్యంత ప్రమాదకరమనీ, ప్రజలను మోసం చేసేందుకు కొందరు డాక్టర్లు ఇలాంటి ట్రిక్స్‌ను ఎంపిక చేసుకోవడం ఆశ్చర్యంగా ఉందని కొందరు సీనియర్ వైద్యులు చెబుతున్నారు. రాష్ట్ర రాజధానిలో ఇంత నిర్లక్ష్యంగా వైద్యం అందించడాన్ని సర్కార్ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని సీనియర్ వైద్యులు కోరుతున్నారు.

## అడవి పందుల కోసం వేసిన విద్యుత్ వుచ్చులో చిక్కుకొని ఇద్దరు మృతి



బంగారుపాళ్యం,నవంబర్ 3 : చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజకవర్గం :బంగారుపాళ్యం మండలంలోని బండ్ల దొడ్డి గ్రామంలో ఆదివారం రాత్రి అడవి పందుల కోసం విద్యుత్తు తీగలను కొంతమంది అమర్చడంతో అదే గ్రామానికి చెందిన అప్పయ్య, కుట్టి, ఇరువురు అడవుల్లో వేటాడేందుకు వెళ్లి విద్యుత్ తీగ తగిలి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు వీరితో పాటు అడవి పంది కూడా మృతి చెందింది. ఈ విషయం సోమవారం మధ్యాహ్నం ఆవులు మేపేందుకు కొంతమంది వెళ్లడంతో ఇరువురిని గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. హుటా హుటిన ఘటనా స్థలానికి బంగారుపాళ్యం సీఐ కత్తి శ్రీనివాసులు సిబ్బంది మరియు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. రెండు మృతదేహాలు విద్యుత్ ఘాతకానికి కాలి పోయినట్లు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం డిమాండ్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (విజన్ఆంధ్ర) : ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రస్తుత సంవత్సరంతో కలిసి పదివేల కోట్లకు చేరిన సందర్భంలో గత రెండు సంవత్సరాలుగా ప్రస్తుత ప్రభుత్వానికి ఎన్నిసార్లు మనవి చేసిన కనీస స్పందన లేని కారణంగా రాష్ట్రంలోని అన్ని ఉన్నత విద్యాసంస్థలు తప్పని పరిస్థితిలో నిరవధిక బందుకు వెళ్లినామని, రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య ధోరణి ప్రణాళిక, ముందు చూపులేని తనం వల్ల ఈరోజు స్కాలర్షిప్ బకాయిలు 10,000 కోట్లకు చేరుకున్నాయని పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం గతంలో ఇచ్చిన 1200 కోట్ల టోకెన్లు వెంటనే క్లియర్ చేయాలని, మిగతా బకాయిలకు ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వస్తే తాము కూడా ప్రభుత్వానికిసహకరిస్తామని, అంతవరకు బందు విరమించలేమని తెలిపారు. ఈ సమావేశంలో శాతవాహన యూనివర్సిటీ ప్రైవేటు కళాశాలల యాజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేష్ మాట్లాడుతూ తామంత చదువుకున్న నిరుద్యోగులమని స్వయం ఉపాధి పథకంలో భాగంగా కళాశాలలు నెలకొల్పి తాము ఉపాధి పొందుతూ తమతోపాటు పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కళాశాలలని, ఏవో కొన్ని కార్పోరేట్ కళాశాలలు కొంతమంది రాజకీయ నాయకుల కళాశాలల చూసి అందరూ అదే బాటలో ఉన్నారని ప్రభుత్వం మాలాంటి నిరుద్యోగుల ఉపాధి అవకాశాలను దెబ్బతీయ వద్దని,నిజాయితీగా పని చేస్తున్న మాలాంటి వాళ్ళ జీవితాలను కాపాడాలని వెంటనే రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని, విద్యార్థులు మానసికంగా దృఢంగా ఎదిగే వయసులో చదివే డిగ్రీ విద్యను నిర్లక్ష్యం చేయవద్దని పాఠశాల స్థాయిలో విద్యార్థి ఎలా చదివినా ఉన్నత విద్యలో కనుక మంచి విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లే అవకాశాలు ఉంటాయని, అలాంటి విద్యను అందించే విద్యాశాఖను కూడా చూస్తున్న ముఖ్యమంత్రి గారు చిన్న చూపు చూడడం చాలా బాధాకరమని, డబ్బులు అడిగితే తమపై విజిలెన్స్ దాడులతో భయభ్రాంతులకు గురిచేస్తూ సమాజంలో మాపై చెడు అభిప్రాయం వచ్చే రకంగా ప్రవర్తించడం సరైనది కాదని తెలిపారు.మన జగిత్యాల జిల్లాకు సంబంధించిన సుమారు 50 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, ఇప్పటికే గత 3 సంవత్సరాల నుండి సుమారు 10 కళాశాల లు ఆర్థిక ఇబ్బందులతో మూతబడి కేవలం 11 కళాశాలలు మాత్రమే మిగిలాయని వాటిని కాపడాలని విజ్ఞప్తి చేశారు. ధర్మపురి నవోదయ కళాశాల కరస్పాండెంట్ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కళాశాలలో రియంబర్స్మెంట్ నిధులు లేక మూతపడితే అక్కడ యువత చెడు మార్గాల వైపు వెళ్తున్నారని వాళ్లు ఉపాధి కోసం కూలీ పనులకు లేదా దుబాయ్ లాంటి దేశాలకు వలస వెళ్తున్నారని అలాంటి ప్రమాదం నుంచి యువతను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి కళాశాల కరస్పాండెంట్ మూర్తి, యాజమాన్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర కోసం నాణ్యమైన పత్తి తీసుకురావాలి


### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ నవంబర్ 3 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ): రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.సోమవారం బైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, రైతులు, అధికారులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI) ద్వారా క్వింటాలుకు రూ.8,110 కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. రైతులు 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 1,41,455 ఎకరాల్లో పత్తి సాగు, 11,08,646 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులంతా తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రమే అమ్మాలని సూచించారు. పంటను బాగా ఆరబెట్టుకొని తెస్తే ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. తేమశాతం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, అధికారులు సహకరిస్తారని భరోసా ఇచ్చారు. జిల్లాలో 17 జిన్నింగ్ మిల్స్, 17 కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు. అనంతరం ముధోల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాల కారణంగా పత్తిలో తేమశాతం పెరిగిందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. తేమశాతం విషయంలో అధికారులు సడలింపు ఇవ్వాలని ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పత్తిని వీలైనంతగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. పత్తి రైతులందరికీ మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం మార్కెట్ యార్డులో కలెక్టర్, శాసనసభ్యులు సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలించారు. ప్రతి గింజ సోయా పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. దశలవారీగా టోకెన్లు జారీ చేసి పంటలన్నింటినీ కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, వైస్ చైర్మన్ ఫారూక్ అహ్మద్ సిద్ధిఖీ, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాప్ కల్చర్ అభిమానం, క్రీడల ఉత్సవం

### - ఘనంగా హైదరాబాద్ కామిక్ కాన్, డ్రీమ్‌హాక్ ఇండియా ముగింపు




హైదరాబాద్, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : క్రంచీరోల్ సహకారంతో జరిగిన మారుతి సుజుకి అరేనా హైదరాబాద్ కామిక్ కాన్, డ్రీమ్‌హాక్ ఇండియాతో కలిసి చేసిన మూడు రోజుల ప్రదర్శంగా ఘనంగా ముగిసిందని కామిక్ కాన్ ఇండియా సీఈఓ షెఫాలీ జాన్సన్, నోడ్విన్ గేమింగ్ సహ వ్యవస్థాపకుడు, ఎండీ అక్షత్ రాతీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదీ నుంచి నవంబర్ 2వ తేదీ వరకు హైటెక్స్‌లో ఈ ప్రదర్శన ఇది జరిగింది. ఈ కార్యక్రమం బొమ్మల కథల(కామిక్స్), జపనీస్ యానిమేషన్(అనిమే), వీడియో క్రీడల(గేమింగ్), ప్రత్యేక వేషధారణ(కాస్‌ప్లే) సహా వీటికి సంబంధించిన ప్రపంచ అభిమానులందరినీ ఒకచోట చేర్చిందన్నారు. ఈ సమావేశానికి 400 మందికి పైగా వేషధారులు సహా 40 వేల మందికి పైగా అభిమానులు హాజరయ్యారని తెలిపారు. నోడ్విన్ గేమింగ్ ఆధ్వర్యంలో కామిక్ కాన్ ఇండియా నిర్వహించిన ఈ ఈవెంట్‌కు అంతర్జాతీయ అతిథులుగా, నెట్‌ఫ్లిక్స్ యొక్క లూసిఫర్ ను రూపొందించడంలో ప్రసిద్ధి చెందిన రచయిత, కార్యనిర్వాహక నిర్మాత మైక్ కోస్టా, అలాగే టీనేజ్ మ్యూటెంట్ నింజా టర్టిల్స్, ఘోస్ట్ రైడర్, ఏలియన్ వంటి ప్రాచీన బొమ్మల కథలకు ఆకట్టుకునే ముఖచిత్రాలు వేయడంలో పేరుగాంచిన చిత్రకారుడు జె.గోన్జో విచ్చేశారని తెలిపారు. వీరితో పాటు భారత నలు మూలల నుండి 17 మంది బొమ్మల కథల చిత్రకారులు, సృష్టికర్తలు, 9 మంది ప్రదర్శన కారులు, 80 మందికి పైగా ప్రదర్శనదారులు తమ అనుభవాలను అందించారని తెలిపారు. అద్భుతమైన మారుతి సుజుకి అరేనా ప్రదర్శనతో పాటు, ఒక ఆట ద్వారా సందర్శకులను ఉత్సాహ పరిచిందని తెలిపారు. ఆండ్రాయిడ్ ల్యాండ్ వద్ద పాన్‌ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఇండియన్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ కాస్‌ప్లే-26 కోసం నిర్వహించిన హైదరాబాద్ అర్హత పోటీల్లో ప్రచేత బెనర్జీ నగర స్థాయి పోటీలో విజయం సాధించి రూ.50 వేల నగదు బహుమతిని గెలుచుకున్నట్లు తెలిపారు. ఆమె ఫైనల్స్‌లో హైదరాబాద్ కు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. డ్రీమ్‌హాక్ ఇండియా తన ఆరో వార్షికోత్సవాన్ని జరుపుకుందని తెలిపారు. కేఓ ఫైట్ నైట్లో, టెక్కెన్ 8 క్రీడలో కేఎంఆర్ యోషికిల్లా విజయం సాధించి, రూ. లక్ష గెలుచుకున్నారని తెలిపారు. అలాగే సూపర్ స్మాష్ బ్రదర్స్ క్రీడలో జేఎల్‌క్యూ హాల్‌మార్క్ విజేతగా నిలిచి, రూ.40 వేలు సొంతం చేసుకున్నట్లు వారు వెల్లడించారు.

## మాతృభాష పరిరక్షణ ప్రజా ఉద్యమంగా రూపు దాల్చాలి


**పాలన, న్యాయ వ్యవహారాల్లో మాతృభాషనే వినియోగించాలి**
**ఇంట్లో అమ్మ భాష మాట్లాడుకోవాలి**
**భారత గౌరవ 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సూచన**
**జానమద్ది హనుమచ్ఛాస్త్రి శత జయంతి సందర్భంగా పురస్కారాల ప్రధానం**




కడప,నవంబర్ 2 (విజన్ ఆంధ్ర) మాతృభాష పరిరక్షణ కేవలం పుస్తకాలు రాయడం, అవార్డులు ఇవ్వడం లేదా కార్యక్రమాలు నిర్వహించడంతోనే సాధ్యం కాదని, అది ప్రజా ఉద్యమంగా రూపు దాల్చాలని భారతదేశ గౌరవ 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉద్ఘాటించారు. బ్రౌన్ శాస్త్రిగా సుపరిచితులైన దివంగత డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి సందర్భంగా కడపలోని సీ.పీ.బ్రౌన్ స్మారక గ్రంథాలయ ప్రాంగణంలో ఆదివారం జరిగిన జానమద్ది స్మారక పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, మాతృభాష పరిరక్షణ అంటే భావితరాలకు అమ్మభాషలోని మాధుర్యాన్నిఅందించడమేనని స్పష్టం చేశారు.ఇందుకోసం తెలుగు భాషా ప్రేమికులు, సాహితీ వేత్తలు అందరూ పిల్లలకు సులభంగా తెలుగు నేర్పించే సృజనాత్మక పద్ధతుల్ని అన్వేషించాలని ఆయన పిలుపునిచ్చారు. మాతృభాషకు సేవలు అందించిన వారికి పురస్కారాలను అందించడం ఆనందంగా ఉన్నప్పటికీ, ప్రతి ఒక్కరూ ముందుగా మనదైన అమ్మ భాషను ప్రేమించి, పట్టు సాధించాలి అని ఆయన ఉద్ఘాటించారు.మాతృభాషను కాపాడుకునేందుకు ప్రాథమిక విద్య మాతృభాషలో అందించడం, పరిపాలనా భాషగా ప్రాధాన్యత ఇవ్వడం, న్యాయస్థానాల,కార్యకలాపాలు మాతృభాషలోనే సాగడం, ఉన్నత విద్యలో స్వదేశీ భాషల వినియోగం పెంచడం, ఇళ్లలో కుటుంబ సభ్యులతో మాతృ భాషలోనే మాట్లాడటం అనే ఐదు అంశాలపై దృష్టి సారించాలని వెంకయ్య నాయుడు నొక్కి చెప్పారు. తెలుగు వాడు కాకపోయినా తెలుగు భాషకు ఎనలేని సేవలు అందించారని చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ స్మృతికి నివాళులు అర్పించారు. జానమద్ది హనుమచ్ఛాస్త్రి చేపట్టిన గ్రంథాలయ యజ్ఞం మహోన్నతమైనదని ఆయన కొనియాడారు. వారసత్వం అంటే కేవలం ఆస్తులు లేదా పదవులు కాదని, ఇలాంటి మంచి కార్యక్రమాల్ని చేపట్టడమే నిజమైన వారసత్వమని ఆయన పేర్కొన్నారు. గ్రంథాలయ నిర్వహణలో ఎంతో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారంటూ జానమద్ది హనుమచ్ఛాస్త్రి కుమారుడు జానమద్ది విజయభాస్కర్ ను అభినందించారు. "మన ఆట, మన పాట, మన భాష, మన యాస, మన గోస, మన కట్టు, మన బొట్టు, చివరకు మన తిట్టు సహా సంప్రదాయాలను పునరుజ్జీవింపచేసుకోవలసిన అవసరం ఉంది" అనీ వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. నాటక రంగానికి సేవలు అందించిన డా. గుమ్మడి గోపాలకృష్ణ, పంచ సహస్రావధాని డా. మేడసాని మోహన్, సాహిత్యవేత్త శ్రీ రేవూరు అనంత పద్మనాభ రావు, 20 లక్షల పుస్తకాలతో గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్న అంకే గౌడ గారికి పురస్కారాలు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఊరిలో గ్రంథాలయం, దేవాలయం, సేవాలయం (స్వచ్ఛంద సేవా సంస్థ) ఏర్పడాలన్నది తన ఆకాంక్ష అని, ప్రజలు ఈ దిశగా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప (న్యాయమూర్తి), ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి (సాహితీవేత్త), డా. శ్రీధర్ చెరుకూరి (జిల్లా కలెక్టర్), ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ (ఉపకులపతి, యోగివేమనవిశ్వవిద్యాలయం జానమద్ది విజయభాస్కర్ (సాహితీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ), పట్టణ ప్రముఖులు, జానమద్ది కుటుంబ సభ్యులు, భాషా ప్రేమికులు, సాహితీవేత్తలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

### చేపట్టిన ఎమ్మెల్యే డా,, సుధా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



బద్వేలు, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలల ను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 26 వ వార్డు భావనారాయణ నగర్ లో రచ్చబండ కార్యక్రమంలో బద్వేల్ ఎమ్మెల్యే డా,, సుధా, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధా, ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో కోవిడ్ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఏడు మెడికల్ కళాశాలను పూర్తి చేశారని. అందులో ఐదు మెడికల్ కళాశాలలను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారని మిగతా రెండు కళాశాలలు ఎన్నికల కోడ్ కారణంగా అందుబాటులోకి రాలేదన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని ఇది పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే అని వారు దుయపడ్డారు లక్షల కోట్ల ఆదాయం వచ్చేలా చంద్రబాబు తన బంధువులకు పార్టీ నాయకులకు కళాశాలలను హస్తగతం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని కూటమి ప్రభుత్వం నిర్ణయంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలతో పాటు పేదలకు వైద్య విద్య దూరం చేస్తున్నాడని వారు తీవ్రంగా ఆరోపించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండాల్సిన కళాశాలలను ప్రవేట్ పరం చేస్తే ప్రజలకు వైద్యం కూడా దక్కదని వారికి దూరమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు తీరుకు కూటమి ప్రభుత్వం వైఖరికి నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని దీన్ని రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ ను కలిసి వారికి అందజేస్తామన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుట్రలకు అడ్డుకట్ట వేసే దిశగా ప్రయత్నిస్తామని దీని బాధ్యతను వైసిపి పార్టీ తీసుకుంటుందన్నారు ఈ ప్రజా ఉద్యమంలో ప్రజాసంఘాలు, విద్యార్థులు, యువత రాజకీయాలకు అతీతంగా పాల్గొని మద్దతు తెలపాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ పంచాయతీరాజ్ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కల్లూరు రమణారెడ్డి, కేశవరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, బద్వేల్ మండలం వైసిపి అధ్యక్షులు పోకల మల్లేశ్వర్ రెడ్డి, పార్టీ మహిళా నాయకులు పార్టీ సీనియర్ నాయకులు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అల్వాల్ లో అధ్వాన్నంగా మారిన రోడ్లు

### మరమ్మతులు చేయాలని వాహనదారుల వినతి



అల్వాల్, విజన్ ఆంధ్ర నవంబర్ 3: అల్వాల్ లో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల మరింత దెబ్బతిన్నప్పటికి రోడ్ల మరమ్మతులు చేయాల్సిన జీహెచ్ఎంసీ అధికారులు వీటి గురించి పట్టించుకోవడం లేదు. దీంతో రోడ్లన్నీ గుంతలమయమై ప్రమాదాలకు నిలయంగా మారాయి. ప్రధానంగా అల్వాల్ కళ్ళు కాంపౌండ్ ఐజి చౌరస్తా నుండి అంబేద్కర్ నగర్ వెళ్లేదారిలో గుంతల మయంగా మారిన రోడ్లుతో ప్రజలు ముఖ్యంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే రోడ్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు అనునిత్యం తమ పనుల నిమిత్తం రాకపోకలు జరుపుతున్నారు. కానీ తీసుకుంటున్న చర్యలు మాత్రం శూన్యమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడుగడుగునా గుంతలు పడిన ఈ రోడ్లపై వాహనదారులు అనునిత్యం ప్రమాదాలకు గురవుతున్నా రు. దీంతో ఈ రోడ్ మార్గంలో వెళ్లే ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. ఇకనైనా జిహెచ్ఎంసి అధికారులు, డివిజన్ కార్పొరేటర్ స్పందించి రోడ్ల మరమ్మత్తుకు తక్షణమే చర్యలు తీసుకో వాలని వాహనదారులు కోరుతున్నారు

# కార్మిక వర్గానికి ప్రమాద ఘంటికలు

**కొత్త విధానం కార్పొరేట్ల కోసమే**
**శ్రమశక్తి నీతి - 2025తో అన్నీ అనర్థాలే**
**మనుస్మృతి ప్రేరణతో రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదకాలు**
**కార్మికులను బానిసలుగా మార్చేందుకు కేంద్రం కుట్ర**
**'శ్రమశక్తి నీతి - 2025 కార్మిక వర్గంపై దాడి'**
**బిసెమినార్‌లో తపన్‌సేన్**




హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర ): 'మోడీ సర్కారు తీసుకొస్తున్న కొత్త కేంద్ర కార్మిక విధానం శ్రమశక్తి నీతి 2025తో మొత్తం కార్మిక వర్గానికి ప్రమాద ఘంటికలు మోగనున్నాయి. ఈ విధానం కార్మికులకు అత్యంత ప్రమాదంగా, అప్రజాస్వామికంగా ఉన్నది. దీన్ని మనుస్మృతి ప్రేరణతో తీసుకొస్తున్నామంటూ చెబుతున్న కేంద్రం రాజ్యాంగ విలువలకు తిలోదకాలిస్తున్నది. కార్మిక సంఘాలతో చర్చించకుండా కార్మిక ప్రయోజనాలను కాపాడుతున్నామనే పేరుతో వారి మెడకు ఉరి తాడు పేనుతున్నది. పోరాడి సాధించుకున్న చట్టాలకు తూట్లుపొడుస్తున్నది. కార్పొరేట్ల ప్రయోజనాలే పరమావధిగా కేంద్రం విధానాలను రూపొందిస్తున్నది'. అని సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అధ్యక్షతన 'కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన లేబర్ పాలసీ శ్రమ శక్తి నీతి– 2025, కార్మిక వర్గంపై దాడి' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. తపన్‌సేన్‌తో పాటు సీఐటీయూ జాతీయ కార్యదర్శి కె ఉమేశ్, కోశాధికారి ఎం సాయిబాబు, సీనియర్ నాయకులు ఆర్ సుధాభాస్కర్ మాట్లాడారు. తపన్‌సేన్ మాట్లాడుతూ పెట్టుబడి దారి వ్యవస్థ తీవ్ర సంక్షోభ స్థితిలో ఉన్నప్పుడు కార్పొరేట్లు తమ లాభాలను మరింత ఎక్కువగా పిండుకోవాలని చూస్తారన్నారు. అందుకనుగుణంగా బీజేపీ ప్రభుత్వం శ్రమ శక్తి నీతి– 2025 పేరుతో కేంద్ర కార్మిక కొత్త విధానాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టిందని తెలిపారు. దేశ ఉత్పాదనలో కీలక పాత్ర నిర్వహిస్తున్న కోట్లాది మంది కార్మికులకు సంబంధించిన విధానాన్ని రూపొందించే క్రమంలో కార్మిక సంఘాలతో కనీసం సంప్రదింపులు చేయకపోవటం అప్రజాస్వామిక చర్యకాక మరేమిటని ప్రశ్నించారు. 2019–20లో 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకు రావటంతో పాటు శ్రమశక్తి నీతి–2025 తీసుకురావటం అనేది నయా ఉదారవాద విధానాల్లో భాగమేనని చెప్పారు. ఆరేండ్లుగా లేబర్ కోడ్‌లను నిలుపుదల చేయాలని కార్మిక సంఘాలు ఆందోళన చేస్తున్నాయని గుర్తు చేశారు. వాటిని కేంద్రం రద్దు చేయకపోగా బీజేపీయేతర ప్రభుత్వాలతో పాటు తమ ప్రభుత్వాల్లో వాటి తక్షణ అమలు కోసం విధానాల రూపకల్పన చేసేందుకు ఒత్తిడి చేస్తున్నదని తెలిపారు. 8గంటల పని విధానాన్ని మార్చి, 10,12గంటలకు సవరిస్తున్నారని పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వం ఈ పద్ధతిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు.కేంద్రం తెస్తున్న కొత్త విధానం ద్వారా రాజ్యాంగంలోని సమానత్వం, సామాజిక న్యాయం, శ్రమకు గౌరవం లాంటి అంశాల ప్రాతిపదికన దాన్ని రూపొందిస్తున్నట్టు ప్రజలను మభ్యపెట్టటం సరికాదని హితవు పలికారు. మనుస్మృతి ప్రేరణతోనే కొత్త కార్మిక విధానాన్ని తీసుకొస్తున్నామని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఇది బీజేపీ ప్రభుత్వ రాజ్యాంగ విరుద్ధ చర్యకు నిదర్శనమని తెలిపారు. నయా ఉదారవాద విధానాల అమలు కాలంలో కార్మికులు సృష్టిస్తున్న సంపదలో వేతనాల నిష్పత్తి పడిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మరో పక్క లాభాల నిష్పత్తి అపరిమితంగా పెరుగుతున్నదని తెలిపారు. 1981–82 నుంచి వేతనాల వాట 30.27శాతం నుంచి 2023–24 నాటికి 15.97శాతానికి పడిపోయాయని పేర్కొన్నారు. అదే కాలంలో లాభాల వాటా 23.30శాతం నుంచి 51శాతానికి పెరిగిందని తెలిపారు.

కార్మికుల శ్రమను కార్పొరేట్లు కొల్లగొడుతున్న తీరుకు ఇది అద్దం పడుతున్నదని చెప్పారు. ఈ కార్మిక విధానంలో దేశంలో మొత్తం కార్మికులను సమ్మిళితం చేస్తామనీ, వారికి సంక్షేమం కల్పిస్తామని గొప్పలు చెబితే సరిపోదన్నారు.

ఈపీఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యూటీ, బోనస్ తదితర ప్రయోజనాలు పొందేందుకు కార్మికుల సంఖ్యను నిబంధనగా పెట్టటం సరికాదన్నారు. కేంద్ర కార్మిక శాఖ పార్లమెంట్‌కు సమర్పించిన గణాంకాల ఆధారంగా ఇప్పటి వరకు ఐదు వేల పరిశ్రమల్లో యాక్సిడెంట్లు జరిగాయన్నారు. 60శాతం శ్రామిక మహిళలకు మెటర్నటీ చట్టం అమలు జరగలేదని తెలిపారు. ఐటీఈఎస్ పరిశ్రమల్లో రెండేండ్లలో మూడున్నర లక్షల మందిని తొలగించారన్నారు. ఈపీఎఫ్‌ను సరిగా అమలు చేయకపోవటంతో 35వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పని ప్రదేశాల్లో 40శాతం శ్రామిక మహిళలపై వేధింపులు, లైంగిక దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 70శాతం నిర్మాణ రంగ కార్మికులకు చట్టాలు అమలు చేయటం లేదనీ, 65శాతం రవాణా రంగ కార్మికులకు నిర్దిష్ట పనిగంటలు లేకుండా 12,15గంటలు పనిచేయిస్తున్నారని తెలిపారు. దేశంలో ఇంత నగంగా కార్మిక చట్టాల ఉల్లంఘన జరుగుతుంటే వీటిని నియంత్రించి తగిన తనిఖీలు చేసి, కార్మికుల హక్కులను కాపాడాల్సిన కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమేశ్ మాట్లాడుతూ కొత్త కార్మిక విధానం ప్రకారం .నాలుగు లేబర్‌కోడ్లను అమలు చేసి, కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. మనుధర్మ శాస్త్రంలాంటి సిద్ధాంతాన్ని జోడించి కార్మిక వర్గాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.పదేండ్ల కాలంలో రిజిష్టరయిన పరిశ్రమల సంఖ్య తగ్గిందన్నారు. పది, పదేహేనేండ్లుగా కనీస వేతనాలను సవరించలేదని చెప్పారు. ద్వైపాక్షిక కమిటీల సమావేశాలను 2015 నుంచి జరపటం లేదన్నారు. సాయిబాబు మాట్లాడుతూ పెట్టుబడి దారి విధానానికి కార్మిక వర్గం బలిపశువులు కాబోతున్నారని తెలిపారు. లాభాల శాతం పెరగటం, వేతనాల శాతం తగ్గడమంటే దోపిడీ పెరగటమేనని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కనీస పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కూడా అమలు చేయటం లేదని విమర్శించారు. ఐఎల్ఓను సమావేశ పర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నదని చెప్పారు. కేరళ ప్రభుత్వ తరహాలో తెలంగాణ, ఆంధ్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని తిరస్కరించాలని డిమాండ్ చేశారు. చుక్క రాములు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై దాడి తీవ్రతరం చేసిందన్నారు. ప్రయివేటు పెట్టుబడి వస్తేనే అభివృద్ధి కొనసాగుతుందని ఊదరగొడుతున్నారని తెలిపారు. పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కార్యదర్శి జె వెంకటేశ్ పాల్గొన్నారు.


## అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ



ఖమ్మం నవంబర్ 3 ( విజిల్ ఆంధ్ర ): కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కొణిజెర్ల మండలానికి చెందిన నారీ మహిళా సేవా సంఘం సభ్యులు తమకు స్వయం ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధికి అధికారికి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన వాకర్స్ సాగర్ కాల్వ పక్కన ఉన్న రహదారి వద్ద ప్రజలు బహిరంగ మలవిసర్జన చేస్తున్నారని, దీనిని నివారించి అక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ ఎంపీడీవో కు రాస్తూ ఓడిఎఫ్ స్టేటస్ చెక్ చేసి అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలేం మండలం జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ సాబ్ 1979 లో ప్రభుత్వం అసైన్మెంట్ భూమి సర్వే నెంబర్ 262 నందు రెండు ఎకరాల ఇరవై గుంటల భూమి ఇచ్చారని, నేటి వరకు ఆ భూమి చూపించ లేదని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ పరిశీలించి నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సింగరేణి మండలానికి చెందిన కె. సురేష్ తమ ఇంటి స్థలాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ.ఎల్.ఎస్.ఏ. కార్యదర్శికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రం బిసి కాలానికి చెందిన జి. కళావతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 1998 నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనకు మే నెలలో 9500 జీతం వచ్చిందని, జూన్ నెల నుంచి తనతో వెట్టి చాకిరి చేయించుకుని 3000 ఇస్తామని పంచాయతీ కార్యదర్శి బెదిరిస్తున్నారని, తనకు పూర్తి జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ పెనుబల్లికి రాస్తూ విచారణ చేసి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## మండల పరిషత్ నూతన భవన నిర్మాణాలకు 58 కోట్లు నిధులు మంజూరు..

**మధిర మండల పరిషత్ కార్యాలయ నిర్మాణానికి 21 కోట్లు మంజూరు**
**ఎర్రుపాలెం మండల పరిషత్ కార్యాలయానికి 18.75 కోట్లు**
**బోనకల్లు మండల పరిషత్ కార్యాలయానికి 18.25 కోట్లు నిధులు మంజూరు**



మధిర నవంబర్ 3 ( విజన్ ఆంధ్ర): మధిర నియోజకవర్గంలో మధిర , ఎర్రుపాలెం, బోనకల్లు మండల పరిషత్ ల నూతన భవనాల నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తయారు చేయాలని సంకల్పంతో ఇప్పటికే కోట్ల రూపాయలను వెచ్చించి మధిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న భట్టి విక్రమార్క నూతనంగా మరో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ 58 కోట్ల రూపాయలతో మూడు మండల పరిషత్ నూతన భవనాలు నిర్మాణం త్వరలో చేపట్టనున్నారు. భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మధిర నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరించిన**
**మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి**
**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 46**



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 ( విజన్ ఆంధ్ర ) : ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను మెట్పల్లి కోరుట్ల ఆర్డిఓ లు అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా కోరుట్ల మెట్పల్లి ఆర్డీవో లు మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



ఖమ్మం, నవంబర్ –3 ( విజన్ ఆంధ్ర ): ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన సిబ్బందికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ నెలలో పదవీ విరమణ పొందిన 8 మంది సిబ్బంది కోసం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు పాల్గొన్నారు. వైద్యారోగ్య శాఖ పరిధిలో సి.హెచ్.ఓ. గా పని చేస్తున్న బి. అన్నమ్మ, వైరా ఎంపిహెచ్ఈఓ గా పనిచేస్తున్న జే. జాన్సన్, కుక్ గా పని చేసిన వి. ఉమాదేవి, ప్లానింగ్ శాఖలోని ఎస్ఓ గోపాల్, జెడ్పీపి ఖమ్మంలో కార్యాలయ సబార్డినేట్ బుచ్చయ్య, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ అభిమన్యుడు పదవి విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారుఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి పదవీ విరమణ పొందిన సిబ్బందిని సన్మానించడం మన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎస్ఓ గోపాల్ మాట్లాడుతూఖమ్మం జిల్లాలో ఎస్ఓ గా పదవి విరమణ పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

వైరా ఎంపిహెచ్ఈఓ గా పదవీ విరమణ పొందుతున్న జే. జాన్సన్ మాట్లాడుతూలి అధిక సమయం గిరిజన ప్రాంతాలలో, 13 సంవత్సరాల పాటు ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహించామని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ లు పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ నవంబర్ 3 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, రైతులకు టోకెన్లు జారీ చేయడం ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమైందని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా కార్యక్రమం కొనసాగుతున్నదని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఏఎంసీ ముధోల్, బోరేగావ్ (ముధోల్ మండలం), బాసర ఈ మూడు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,400 మందికి పైగా రైతులకు టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. మార్కెటింగ్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయం తో కొనుగోలు ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడుతు న్నాయని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, క్రమబద్ధంగా టోకెన్లు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతుల సౌకర్యార్థం, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వసతులు, విశ్రాంతి ఏర్పాట్లు కూడా కల్పించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సోయాబీన్ కొనుగోలు నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రుల దోపిడి అరికట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 03: భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో డి ఎం హెచ్ ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్నటువంటి అకాల వర్షాలకు ప్రజలు రోగాల బారిన పడి ప్రభుత్వాసుపత్రిలకు వస్తే అక్కడ ఉన్న వైద్య సిబ్బంది మందులు లేవని టెస్టులు, స్కానింగులు బయటి ప్రైవేట్ ల్యాబ్ లకు రెఫర్ చేస్తూ రోగులను నానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాసుపత్రిలో సరైన వసతులు లేక స్పెషలిస్ట్ డాక్టర్లు లేక ప్రజలు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే ప్రైవేట్ హాస్పిటల్ యజమానులు సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ వంటి పేర్లు పెట్టి రోగుల నుంచి టెస్టులు స్కానింగ్ ల పేరిట వేలకు వేలుగా ఫీజులు వారి ఇష్టానుసారంగా వసూలు చేస్తూన్నారని మండిపడ్డారు. ప్రజల యొక్క అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకుని ఆసుపత్రులు వ్యాపార నిలయాలుగా జిల్లా కేంద్రంలో మారాయని ఇలాంటి పరిస్థితిని వెంటనే చక్కదిద్ది ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్యాన్ని సిబ్బందిని నియమించి ప్రజలను ఆదుకోవాలని ,అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రుల యొక్క దోపిడీని అరికట్టడానికి జిల్లా యంత్రాంగం ప్రైవేటు ఆస్పత్రులను సందర్శించి వారు టెస్టులు స్కానింగ్ ల పేరుట వసూలు చేస్తున్నటువంటి దోపిడిని అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.నిబంధనలకు అనుగుణంగా డాక్టర్ ఫీజు టెస్టులు స్కానింగ్ ఫీజులను ప్రజలకు ఇబ్బంది కలగని విధంగా చూడాలని అదేవిధంగా కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ పర్మిషన్ ఒకరి పేరు మీద అక్కడ ట్రీట్మెంట్ చేసే డాక్టరు ఎంబిబిఎస్ అర్హత లేకుండా ఆర్ఎంపి డాక్టర్లే వైద్యులుగా చలామణి అవుతున్నారా ఇలాంటి వాటిని డీఎంహెచ్వో తక్షణమే ప్రైవేటు హాస్పిటల్స్ తనిఖీ చేసి నివారించాలని వారి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడినటువంటి వినతి పత్రాన్ని ఏవో ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తన్నీరు నరసింహ, విజయుడు, యేసయ్య, జిల్లా సమితి సభ్యులు కృష్ణాజి,బొల్లెద్దుల శ్రీనివాస్, రవీందర్, తుమ్మల శివుడు, బండి లక్ష్మీపతి, శివశంకర్, మల్లయ్య, కిరణ్ కుమార్, డి అంజి,ప్రేమ్ కుమార్, గోపాల్, కురుమయ్య, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి -కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



అల్వాల్, విజన్ ఆంధ్ర నవంబర్ 3: సిసి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, కాంట్రాక్టర్‌కు సూచించారు. సోమవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని భారతీనగర్‌లో పర్యటించా రు. ఈ సందర్భంగా ఈ కాల నీలో 17 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేప ట్టిన సిసి రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అల్వాల్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు. ఆయా అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణా లతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకుని వస్తున్నానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాష్ రెడ్డి, లింగారెడ్డి, మాధవి, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదం నుంచి బయపడ్డ యువకుడు

రంగారెడ్డి,నవంబరు3 : చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో సోమవారం జరిగిన బస్సు ప్రమాదంలో తాండూరు మండలం గౌతపూర్‌కు చెందిన బాలప్పొల్ల వినయ్ కుమార్(30) అనే యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వినయ్‌కుమార్ హైదరాబాద్ సన్ సిటీలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం సెలవుదినం కావడంతో ఇంటికి వెళ్లాడు. సోమవారం విధులకు హాజరయ్యేందుకు ఆర్టీసీ బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరాడు. డ్రైవర్ వెనుక భాగంలోని ఆరో సీట్లో కూర్చున్నాడు. క్షణాల వ్యవధిలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన ఆయన.. అప్రమత్తమై కిటికీలోంచి బయటకు దిగినట్లు చెప్పారు. తన ముందు సీట్లో కూర్చున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లు, పక్కన కూర్చున్న మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు వివరించాడు. యువకుడు ప్రాణాలతో బయటపడటంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఖమ్మం రైల్వేస్టేషన్ లో గంజాయి పట్టివేత



ఖమ్మం నవంబర్ 03. (విజన్ ఆంధ్ర సూపరిండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ సికింద్రాబాద్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ కాజీపేట వారి ఆదేశానుసారముగా ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ ఖమ్మం ఎన్. అంజలి ఆధ్వర్యంలో, జె సురేష్ ఎస్సై జిఆర్పి డోర్నకల్ మరియు ఆర్పీఫ్ ఖమ్మం జిఆర్పి సంయుక్త సిబ్బంది ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ టు పై జనరల్ తనిఖీలు చేయుచుండగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి దగ్గరరెండు బ్యాగ్ ల తో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా రాష్ట్రంలో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి షోలాపూర్ లో అధిక ధరకు అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని ఉదేశ్యం తో ఎ విదంగానైన తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించలి మేము ఇద్దరం కలిసి మా రాష్టం అయిన ఒరిస్సా లో ఒక ఐదు గంజాయి ప్యాకెట్ లు తక్కువ ధరకు కొనుగోలు చేసి మా రెండు బ్యాగ్ లో అట్టి గంజాయి ప్యాకెట్ లను పెట్టుకొని ఆదివారం సాయంత్రం సమయం లో షోలాపూర్ వెళ్ళుట కొరకు, భునేశ్వేర్ రైల్వే స్టేషన్ నందు కోణార్క్ ఎక్స్ప్రెస్ నందు ఎటువంటి ప్రయాణపు టికెట్ లేకుండా స్లీపర్ కోచ్ నందు ఎక్కి ప్రయని%శీ%చు చుండగా ఉదయం సమయం లో టి సి టికెట్ ను చెక్ చేస్తూ ఉండగా మా దగ్గర టికెట్ లేనందున మాకు భయం వేసి ఖమ్మం రైల్వే స్టేషన్ లో దిగినాము, తర్వాత వచ్చే వేరే రైలుబండి ఎక్కి షోలాపూర్ వెళ్ళాలి అనే ఉద్దేశంతో ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్: 2 పై ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద వేచి ఉండగా రైల్వే పోలీస్ ఖమ్మం వారు పట్టుకున్నారు రెండు బాగ్స్ లో అందులో 10..18కేజీలు గంజాయి ,ఖరీదు 5,15, వేల రూపాయలు ,గంజాయిని పట్టుకొని అరెస్ట్ చేసి ఈరోజు రిమాండ్ కొరకు కాజీపేట రైల్వే కోర్టుకు పంపినారు

# ప్రజావాణి కి 111 దరఖాస్తులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3( విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలను అధికారులకు తెలియజేశారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ ,ఎఒ పాల్గొన్నారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖాధికారులకు అప్పగిస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. తహసిల్దార్లు, శాఖాధికారులు ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఆయాశాఖలకు సంబంధించి ప్రజావాణి దరఖాస్తుల పై ఆరా తీస్తూ దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 111 దరఖాస్తులు ప్రజావాణికి అందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో చామకూరి బిజీబిజీ



ఖమ్మం నవంబర్ 3 (విజన్ ఆంధ్ర)ఈ రోజు 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ గారు దగ్గర ఉండి డివిజన్ లో సైడ్ డ్రైనేజీ పక్కన మట్టి కుప్పలాగా ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మున్సిపాలిటీ సిబ్బంది సాయంతో మట్టి కుప్పని శుభ్రం చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, గణేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్ లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని తెలుసుకొని కుక్కలు పట్టుకునే వాళ్ళని పిలిపించి కార్పొరేటర్ దగ్గరుండి డివిజన్ లో పలుచోట్ల కుక్కలను పట్టించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి కొచ్చిన దరఖాస్తులు 154

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో03 నవంబర్

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం జిల్లా కలెక్టర్ కె. హైమావతి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతినపరిష్కరించాలన్నారు. శాఖాధికారులు ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మొత్తం 154 దరఖాస్తులు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్



ఖమ్మం బ్యూరో నవంబర్ -3:( విజన్ ఆంధ్ర)నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు, రాజీ చేసుకోవాలను కునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమవారం పోలీసు, బ్యాంకర్లు, చిట్ ఫండ్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మాట్లాడుతూలి లీగల్ సర్వీస్ అథారిటీ తరపున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్, ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. యాక్సిడెంట్, భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమ, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర రావు, నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావు, సంధ్యారాణి, పోలీస్, ఎక్సైజ్, బ్యాంక్ అధికారులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల వాహనాలు ఏమయ్యాయి

## ప్రమాదం జరిగితే బాధ్యులెవరు

## టీబిఎస్ఎఫ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 03,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ నారాయణ, ఎస్ఆర్ డిజి పాఠశాలలు పరిమితికి మించి ప్రైవేట్ వాహనాలు (టాటా ఎస్)ల లో విద్యార్థులను తరలిస్తున్నారని, ప్రమాదం జరిగితే ఎవరు భాద్యత వహిస్తారని టిబిఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్ అన్నారు. సోమవారం వేంపల్లి లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య (టిబిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కార్యాలయ ఏవో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్ మాట్లాడుతూ. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డు లో గల శ్రీ నారాయణ పాఠశాల, పద్మశాలి నగర్ లోని ఎస్.ఆర్. డి.జి, పాఠశాలలు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారు. మరికొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఫిట్నెస్ లేని, కాలం చెల్లిన బస్సులు నడుపుతున్నారు. అదేవిధంగా ప్రైవేటు వాహనాలు (టాటా ఎస్) ల లో విద్యార్థులను తరలిస్తూ, వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనీ, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి ఏ ఒక్క పాఠశాల (టాటా ఎస్) మ్యాజిక్, వాహనాలకు రవాణా శాఖ నిబంధనల ప్రకారం పసుపు రంగు పైన వేసిన పాఠశాల పేర్లు ఉండవని, విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మా పాఠశాలలకు సంబంధం లేదు, తల్లిదండ్రులే వాహనాన్ని ఏర్పాటు చేసుకున్నారని తప్పించుకోవడానికి పాఠశాలల పేర్లు వాహనాలపై రాయడం లేదని, పైగా పరిమితికి మించి విద్యార్థులను అందులో తీసుకు వెళ్లడం వలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వారు విమర్శించారు. గతంలో కూడా ప్రైవేట్ వాహనాలలో ప్రయాణిస్తున్న విద్యార్థుల వాహనాలు బోల్తా కొట్టి ప్రమాదాలకు గురయ్యాయని, మొన్నటికి మొన్న రసూల్ పల్లెలో ప్రైవేట్ స్కూల్ టాటా ఎస్ మ్యాజిక్ బోల్తా కొట్టి విద్యార్థులు ప్రమాదానికి గురయ్యారని వారు గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ప్రైవేట్ వాహనాలలో విద్యార్థులను తరలించకుండా రవాణా శాఖ అధికారులు తనకీలు చేసి ఇట్టి వాహనాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బహుజన విద్యార్థి సమాఖ్య (టీబీఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సాయికుమార్, టీబీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాగిరి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే. పాషా, మండల నాయకులు సాత్విక్, అభిలాష్, రమేష్, అజయ్, సురేష్, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ జిల్లా ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ లతో కలిసి ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా దాదాపు 89 వినతులు అందగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రీవెన్స్లో ముఖ్యంగా డోర్నకల్ మండలం తోడేళ్లగూడెం గ్రామం చల్లా పుల్లయ్య వారి భూమి వివాదం, అమ్మపాలెం బంజర గ్రామంలోని డబుల్ బెడ్రూం లబ్ధిదారులకు ఇళ్లకు మౌలిక సదుపాయాల కల్పన, ఇస్లావత్ ఫన్నీ యొక్క నాలా కన్వర్షన్ రద్దు నుంచి చెల్లించిన ఫీజు తిరిగి ఇవ్వాలి, ఉద్యోగ కోరిన ఎస్. జ్యోతి అభ్యర్థన, అక్రమ రిజిస్ట్రేషన్ను రద్దు చేయాలి వంటి వివిధ సమస్యలు సమీక్షించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ పురుషోత్తం, డీఆర్డీఏ మధుసూధనరాజు, డీసీఓ వెంకటేశ్వర్లు, డీహెచ్ఎస్ఓ మరియన్న, హౌసింగ్ పీడీ రాజయ్య, డీఈఓ దక్షిణామూర్తి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ దేశీరాం, సివిల్ సప్లై డీఎం కృష్ణవేణి, మెప్మా అధికారి విజయ, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఉపాధి అధికారి రజిత, డీఏఓ విజయనిర్మల, మైనార్టీ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ శ్రీమన్నారాయణ, ఎల్డీఎం. యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 03,(విజన్ ఆంధ్ర)ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాల్ వాడకు చెందిన రౌతు మంగమ్మ, మంచిర్యాల పట్టణం హమాలీవాడకు చెందిన సూరం మల్లయ్య తమకు వృద్ధాప్య పింఛను ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. దండేపల్లి మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన కొల్లూరి సుగుణ తన ఇంటి స్థలంలో వేరొక వ్యక్తి చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను నిలుపుదల చేసి అక్రమ నిర్మాణానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం శ్రీ శ్రీ నగర్ కు చెందిన జాడి రాజమల్లు తాను మంచిర్యాల మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ టి ఐ చట్టం ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం లోని శ్రీరాంనగర్ కు చెందిన ఎర్రం నర్సయ్య, సందవేని మల్లయ్య తమకు జీరో బిల్లు పథకం వర్తింపచేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. హాజీపూర్ మండలం పడ్తనపల్లి గ్రామానికి చెందిన కాంపెల్లి విజయ్ సాగర్ తమ నివాస ప్రాంతాలలో పందుల వలన ఇబ్బందులు పడుతున్నామని, సమస్య పరిష్కరించి తమను ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన గోదారి లక్ష్మణ్ మండలంలోని నర్వ గ్రామ శివారులోని తమ భూములు రెవెన్యూ రికార్డులలో ఇతరుల పేరిట చూపుతుందని, సమగ్ర విచారణ జరిపి తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ డిసిసిబి బ్యాంకు నందు స్వర్ణనిధి డిపాజిట్ పథకం (444 రోజులు) పథకం ప్రారంభం



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 3తెలంగాణలో ఉన్న అన్ని బ్యాంకులకు దీటుగా ప్రజలకు అందుబాటులో సేవలందించాలని ఉద్దేశంతో మార్కెట్లో ప్రజల సౌకర్యార్థం నవంబర్ నెలలో జరిగే సహకార వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని,మెదక్ డిసిసిబి మేనేజ్మెంట్ వారు బ్యాంకు ఖాతాదారులు అందరికి, ఈ నెల రోజులకు మాత్రమే, కొత్తగా "స్వర్ణనిధి డిపాజిట్" పథకంను 444 రోజులుగాను 7.75 వడ్డీ శాతంతో అందుబాటులోకి తెచ్చినట్లు సిద్దిపేట-2 బ్రాంచ్ మేనేజర్ దేవులపల్లి శ్రవణ్ కుమార్ తెలిపారు. సీనియర్ సిటిజన్స్ కు ఈ పథకం ద్వారా 8.25 అత్యధిక వడ్డీరేటు లభిస్తుందని తెలిపారు. కావున ఖాతాదారులందరు ఈ నెలలో ఇట్టి అవకాశంను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పథకం యెుక్క కరపత్రాలనుఖాతాదారులతో పాటు బ్యాంకు సిబ్బంది విడుదల చేశారు.

# ఈ నెల 4న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

## జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 03,(విజన్ ఆంధ్ర)జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోట లో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఈ నెల 4వ తేదీన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ తెలిపారు. 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# శబ్ద కాలుష్యం చేసే సంచార వ్యాపార వాహనాలపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3 విజన్ఆంధ్ర కామారెడ్డి పట్టణంతో పాటు గ్రామాల్లో తెల్లవారు లేచింది మొదలు రాత్రి వరకు సంచార వ్యాపార వాహనాల్లో వ్యాపారం చేసే వారి విపరీత శబ్ధకాలుష్యంతో ప్రజలు విసిగిపోతున్నారని పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని భారత జాగృతి సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చిట్టిమల్ల అనంతరాములు ఒక ప్రకటనలో కోరారు. అల్లం ఎల్లిగడ్డ, ఉల్లిగడ్డ, కుడుకలకు చక్కెర, పాత ఇనుప సామాను కొంటాం, షాపింగ్ మాళ్ల ప్రచార వాహనాలు, చివరికి ఇడ్లీదోశ, సమోస బైక్ లు సైతం మైక్లతో విపరీత శబ్దకాలుష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చే శారు. ఎన్నికల సమయంలో ప్రచార వాహనాలకు మైక్ అనుమతి లేనిది ఇలా తిరగనివ్వారని, అలాంటి నిబంధన వీటికి వర్తించదా అని చిట్టిమల్ల అనంతరాములు పోలీసులను ప్రశ్నించారు. పోలీసు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శబ్దకాలుష్యం చేసే వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# పోలీస కార్యాలయంలో లిఫ్ట్ సౌకర్యాన్ని ప్రారంభించిన ఎస్పీ జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) పోలీసు సిబ్బంది, ప్రజలకు సౌకర్యం పోలీస్ కార్యాలయంలో సౌకర్యంగా ఉండేందుకు నూతన లిఫ్ట్ జిల్లా ఎస్పీ డి.జానకి సోమవారం ప్రారంభించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆధునిక సౌకర్యాల కల్పనలో భాగంగా నూతన లిఫ్ట్ను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు పోలీస్ సిబ్బందికి వెసులుబాటుగా ఉంటుందన్నారు. హెటెరో ల్యాబ్స్, ఫార్ములేషన్స్ డైరెక్టర్ డాక్టర్ పి.ఆర్. భాస్కర్ రెడ్డి సహాయంతో, సి ఎస్ ఆర్ నిధుల నుండి 8.5 లక్షల ఖర్చుతో లిఫ్ట్ ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ"పోలీసు సిబ్బంది, ముఖ్యంగా మహిళా సిబ్బంది, అలాగే జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు ఈ లిఫ్ట్ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది. పోలీస్ శాఖకు సహకరిస్తూ ముందుకు వచ్చిన హెటిరో ల్యాబ్ సంస్థకు డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖకు అండగా నిలిచే ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజా-ప్రైవేటు భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెటేరో ల్యాబ్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఫణి రాజ కిరణ్, ఫైనాన్స్ హెడ్ రవి కిరణ్, అరుణ్ - కార్పొరేట్ ఆఫీస్ పాల్గొన్నారు. ఎస్పీ ఎన్.బి రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏవో రుక్మిణి భాయి, ఆర్ ఐలు కృష్ణయ్య, నగేష్ మరియు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తహసీల్దార్ కు వినతి పత్రం



జన్నారం, నవంబర్ 03 (విజన్ అంధ్ర) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల నాయకులు తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించ డానికి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తహసిల్దార్ కార్యాలయాలలో వి నతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా సోమవా రంరోజున జన్నారం మండల తాసిల్దార్ రాజమనో హర్ రెడ్డికి మండల బీసీ జాయింట్ యాక్షన్ నా యకులు వినతిపత్ర సమర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ రాజకీయ లబ్ధిని దృష్టిలో పెట్టు కొకుండా మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా బీసీ ప్రజల యొక్క మనోభావాలని గౌరవించి వెంటనే బీసీ రిజర్వేషన్ బిల్లు అమలుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బిసి ఇంటలెక్చువల్ ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డి నేటర్ శ్రీరాముల కొండయ్య, జిల్లా కోఆర్డినేటర్ కోడూరు చంద్రయ్య, మండల కోఆర్డినేటర్ గూడ అశోక్, మండల జేఏసీ నాయకులు కడాల నరస య్యా, ఆడెపు లక్ష్మీనారాయణ, ఉడిపిల్లి రామన్న, ఐలవేణి రవి, యాతం నగేష్, పురుషోత్తం, తదిత రులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, స్వయంగా వ్యాపారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వీధి వ్యాపారులకు టైజాగర్ రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రజలను కోరారు. చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, అందుకే మీ పిల్లలు ఎంతవరకు చదువుతామంటే అంత వరకు చదివించాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఆరోగ్య భీమా ఉన్న ప్రతి ఒక్కరు ధైర్యంగా జీవించగలరని, అందరూ ఆరోగ్య భీమా పొందాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ, "ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తామని ఆయన స్పష్టం చేశారు" ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని దీవించాలని, మాకు మీరంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఇంచార్జి గోనెల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న, ఉమర్, మునీర్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం సభ్యులు ఎం చందు, ఎన్ వెంకటేష్, ఆంజనేయులు, అన్నపూర్ణ, జగదీష్, సి.కృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు .

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 3 ( విజన్ ఆంధ్ర)

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం వేపూరు , ముని మోక్షం గ్రామాల్లో ఏర్పాటు వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని. ఎన్నడూ లేని విధంగా ఈ ప్రజా ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇచ్చి వారి ఆర్థిక భరోసాను మరింత బలోపేతం చేసిందన్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని, ఎక్కడైనా వ్యక్తిగతంగా ధాన్యం కొనుగోలు చేస్తామని చెబితే నమ్మి మోసపోవద్దని , ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడింది, కాబట్టి అందరూ ప్రభుత్వ విధానాలనే నమ్మాలి" అని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, వేముల కృష్ణయ్య, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , చెన్నయ్య, మహిళా అధ్యక్షురాలు నవనీత, మైత్రి యాదయ్య, వేపూర్ వంకం యాదిరెడ్డి. గండిటీ నర్సిములు, రఘు దాసరి, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, వ్యవసాయ అధికారులతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లతో మంత్రి వాకిటి శ్రీహరి వీడియో కాన్ఫరెన్స్



ఖమ్మం బ్యూరో నవంబర్ -3( విజన్ ఆంధ్ర)చేప పిల్లలు చెరువుకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖల మంత్రివర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు తెలిపారు. రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వర్యులు, సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పాల్గొన్నారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ, తదితర అంశాలపై సమీక్షించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖల మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూలి చేపలు చెరువులలో విడుదల కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని అన్నారు.చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూరి చేయాలని అన్నారు. ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు, సరఫరాదారుల, రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవు తారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటి పారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని మంత్రి సూచించారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని అన్నారు. మత్స్యకారులు అధికంగా చేపల ఉత్పత్తి చేసేలా చూడాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ వీసీ అనంతరం అధికారులతో మాట్లాడుతూలి పంచాయతీ కార్యదర్శులు, మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శి, మండలంలో ఉన్న నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో చర్చించుకుని చేప పిల్లల విడుదల షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రాం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు నెల్లూరి కోటేశ్వరరావు



ఖమ్మం ఆర్ సి, నవంబర్ 03.( విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రకటనలో ఆయన రాష్ట్రవ్యాప్తంఆయనగా సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్సమెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. పేద విద్యార్థుల భవిష్యత్తు నిలిచిపోయే పరిస్థితి వచ్చింది. అయినా ప్రభుత్వం మాత్రం నిశ్చలంగా ఉంది," అనికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకు పూర్తి పారదర్శకంగా నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆ హామీని విస్మరించిందని ప్రభుత్వం రూ. 1,200 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించి మాట తప్పిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖను తన ఆధీనంలో ఉంచుకున్నప్పటికీ పేద విద్యార్థులకు ఏ మాత్రం భరోసా కల్పించలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు చెల్లింపులపై గ్యారంటీ ఇవ్వాలి. విద్యార్థులు విద్యను వదిలేయకుండా చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు

## గ్రీవెన్స్ డే ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్ పి అశోక్ కుమార్

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) :ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహా యం



జన్నారం, నవంబర్ 03 (విజన్ అంధ్ర) : బైక్ ప్రమా దంలో గాయపడి కోమాలోకి వెళ్లిన వ్యక్తికి తెలంగా ణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెం దిన కరాజుల రాజేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి కోమాలోకి వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆసుపత్రి ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్నా రన్న విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెం దిన తెలంగాణ కార్మికుల సంక్షేమ సమితి గ్రామ కమిటీ సభ్యులు ఆదివారం రోజున 12వేల రూపా యల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటా రు. ఈ సందర్భంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సం క్షేమ సమితి వ్యవస్థాపకులు కల్లెడ భూమయ్య, మాదాసు రమేశ్ లు మాట్లాడుతూ యువకులు బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామకమిటీ అధ్యక్షులు సింరికొండ వెంకటేష్, ఉపా ధ్యక్షులు మురుకుంట్ల శేఖర్ తదితరులు పాల్గొ న్నారు.

## అక్షయపాత్ర సేవలు మరువలేనివి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆకలి తీర్చేందుకు ముందుకు రావడం అభినందనీయమని,అక్షయపాత్ర సేవలు మరువలేనివి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ భారతదేశంలో సేవలందిస్తున్న ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆకలి వల్ల చదువుకు దూరం కాకుండా పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించటం ఈ అక్షయపాత్ర సంస్థ ముఖ్య లక్ష్యమన్నారు. నియోజకవర్గం హన్వాడ మండలంలోని వేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ "పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరం అని, ఆకలితో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగకుండా అక్షయపాత్ర ఫౌండేషన్ చేస్తున్న సేవ అభినందనీయం అని ఆయన చెప్పారు. ఒక మంచి కార్యక్రమానికి మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంచుకోవడం సంతోషంగా ఉందన్నారు . అందుకు నిర్వాహకులకు మనస్ఫూర్తిగా శుభాభినందనలు తెలియజేస్తున్నాను" అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పారిశ్రామిక గోనెల శ్రీనివాసులు , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య, మహిళా అధ్యక్షురాలు నవనీత, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య , రఘు దాసరి, ఎంఇఓ గోపాల్ నాయక్ మరియు అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేసి తీరుతాం...

**ప్రపంచంలోనే ఎక్కడా లేని టన్నెల్ టెక్నాలజీతో పనుల నిర్వహణ**
**టన్నెల్ పూర్తయితే 30 టీఎంసీలతో 3 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు, నల్గొండ జిల్లాలో 30 లక్షల మందికి త్రాగునీరు,**
**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): నవంబర్ 03 శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్ఎల్బీసీ)లో సొరంగ మార్గంలో పనులను ఎలాంటి పరిస్థితుల్లోనూ పూర్తి చేసి తీరుతాయని ఈ విషయంలో ప్రపంచంలోనే అత్యాధునిక టన్నెల్ టెక్నాలజీతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకునాగర్ కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లిలో హెలీ మాగ్నెటిక్ సర్వేకు సంబంధించిన సర్వే హెలికాప్టర్తో పాటు... అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న వివరాలు, అందుకు సంబంధించిన పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పరిశీలించారు. దీంతో పాటు టన్నెల్లో చేపట్టబోయే పనులకు సంబంధించి వివరాలను అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎల్బీసీ టన్నెల్ తవ్వకం పనుల పునరుద్ధరణలో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వే వివరాలను ముఖ్యమంత్రి, మంత్రుల బృందంకు సవివరంగా సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సర్వే నేషనల్ జియోఫిజికల్ ఇన్స్టిట్యూట్ (ఎన్జీఆర్ఐ) శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని... హెలికాప్టర్కు ప్రత్యేకంగా అమర్చిన ట్రాన్స్‌మీటర్‌తో సర్వే నిర్వహించడం జరుగుతుందని అధికారులు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించడానికి వచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ ,బాలు నాయక్, ఆర్మీ అధికారులు, సబ్ వే ఆఫ్ ఇండియా అధికారులు ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు 3 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మంది కి తాగునీరు నల్గొండ జిల్లాకు అందించాలని ప్రారంభించారని తెలిపారు. అప్పట్లో ప్రారంభించిన పనులు నిలిచిపోగా... తిరిగి 2004 అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఈ విషయంలో టన్నెల్ %-%వన్ 44 కిలోమీటర్లు, టన్నెల్2 మూడు కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. అప్పట్లో ఇది టైగర్ రిజర్వు ఫారెస్టు అని...పులులను సంరక్షించి వాటికి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా పూర్తి చేయాలని అప్పట్లోనే నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. టన్నెల్ బోర్ నిర్మాణం భారతదేశంలోనే మొదటిసారిగా ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులకు వినియోగించడం జరుగుతుందన్నారు. అప్పట్లో పది కిలోమీటర్ల టన్నెల్ను సైతం అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పూర్తి చేయాలేదని... ఈ విషయంలో కేసీఆర్, హరీష్ రావులు ఈ ప్రాజెక్టును పక్కన బెట్టారని... అందుకు కారణం వారికి రావాల్సిన పర్సెంటేజీ రాదని చేయలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. ఈ విషయంలో అప్పటి సీఎం చంద్రశేఖర్ రావు కుటిల నీతితో వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ టన్నెల్ను ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 44 టన్నెల్ ఎక్కడా లేదని... ఈ టన్నెల్ పూర్తయితే 30 టీఎంసీల నీటితో 3 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అందించడం ఎంతో వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ టన్నెల్ ప్రస్తుతం రూ. 4,600 కోట్లతో పూర్తయ్యేందుకు చర్యలు రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పనులు పూర్తి చేసుకోకపోవడం వల్ల నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి వంటి పనులు ఏ ఒక్కటి కూడా అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చేయలేదని... లక్షా ఎనభై ఆరు వేల రూపాయల్లో కాంట్రాక్టర్లకు పనులు పూర్తి కాకుండానే చెల్లించారని వివరించారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో నీటిని తరలించుకుపోతున్నారని...అప్పట్లో కేసీఆర్, హరీశ్ రావులు వెళ్ళి నీటిని తీసుకెళ్ళమని సంతకాలు పెట్టి వచ్చారని 299 టీఎంసీలకు ఒప్పుకున్నట్లు ట్రిబ్యునల్లో అడగడానికి వీల్లేదని తెలిపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో ట్రిబ్యునల్లో వాదనలు వినిపిస్తున్నామని...ఒక కొలిక్కి వచ్చిందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే ఆంధ్రప్రదేశ్కు అలుసుగా మారిందని ఈ విషయంలో కేసీఆర్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉ ందన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీరు తీసుకెళ్ళే టన్నెల్ ఎక్కడా లేదని తెలిపారు. ఈ పనులు చేపట్టిన క్రమంలో ఎనిమిది మంది చనిపోయారని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నిపుణులైన ఆర్మీ అధికారులను డిప్యూటేషన్పై తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం 9.8 కిలోమీటర్లు టన్నెల్ పనులు కావాల్సి ఉంది వీటిని మంత్రి వర్గంలో ఆమోదించడం జరిగిందన్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి హరీశ్ రావు చిల్లరమాటలు మానేయాలని... ఇప్పటికైనా హరీశ్ రావు మారాలన్నారు. ఈ ప్రాంతం నుంచి తనతో పాటు మంత్రులు అధికారంలో ఉండి కూడా ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. టన్నెల్ లోపల చేసే పని క్రిటికల్ సిట్యుయేషన్ నేపథ్యంలో అందరితో సర్వేలు చేస్తున్నామన్నారు. అటవీ ప్రాంతంలో టన్నెల్ చేయడం ఎంతో ఇబ్బంది అయినప్పటికీ తప్పకుండా పూర్తి చేసి తీరుతామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీనిచ్చారు. అలాగే గిరిజనులకు న్యాయం చేసి వారికి నష్టం జరగకుండా ఆదుకుంటామని అన్ని తండాల వారికి డిసెంబరు 31వ తేదీలోగా సమస్యలను పరిష్కరించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇక్కడ పుట్టిన వారే ఇప్పుడు పూర్తి చేయనట్లయితే ఎప్పటికీ కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ టన్నెల్ పూర్తి చేయడానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా పూర్తి చేయడంతో పాటు అందరి సహకారం తీసుకుంటామన్నారు. ఈ విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంతో శ్రమపడ్డారని తెలిపారు. టన్నెల్ బోర్డు ఏరియల్ సర్వేలో పూర్తి వివరాలు తెలియడం జరుగుతుందని.. ఈ సర్వేతో టన్నెల్ తవ్వే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుస్తాయని తెలిపారు. అలాగే గతంలో తెలంగాణలో తప్పులు జరిగిన వాటిని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ సరిదిద్దలేదన్నారు. ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో తిరిగి సమీక్షిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఈ పనులు 20 సంవత్సరాల నుంచి కొనసాగుతున్నా గత ఐదేళ్ల క్రితం నుంచి ప్రారంభమయ్యాయి. అందరి దృఢ సంకల్పంతో రెండేళ్ళలో ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తి చేయాలని ముందుకెళు తున్నాం. ఈ టన్నెల్ పూర్తయితే శ్రీశైలం ప్రాజెక్టు కంటే ఎక్కువగా నీరు వచ్చి ఇబ్బందులు లేకుండా ఉంటుంది. అలాగే గతంలో ఎస్ఎల్బీసీ పనుల్లో ఎనిమిది మందిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యాధునికమైన హెలిబోన్ ఎలక్ట్రిక్ టెక్నాలజీ ద్వారా 44 కిలోమీటర్ల వరకు హెలికాప్టర్ ద్వారానే జరుగుతుంది. భారత ఏరియల్ ఎలక్ట్రికల్ మ్యాగ్నెటిక్ సర్వే ఎక్కడా నిర్వహించలేదు. ఇక్కడే ప్రథమం... అడ్వాన్స్ టెక్నాలజీతో తిరిగి ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడం జరుగుతుంది. ఈ సర్వేకు టన్నెల్ కొలాప్స్ అయిన సమయంలో భారతదేశంలోనే టన్నెలింగ్ మెథడ్లో ఎక్కువ నైపుణ్యం ఉన్న వారిని ఎంచుకొని భారత సైన్యానికి ఇంజనీరింగ్ చీఫ్ అయిన జనరల్ హరిపాల్ సింగ్, ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ ... ఎంతో పేరు ప్రఖ్యాతులుగాంచిన వారిని తెలంగాణకు డిప్యూటేషన్పై తీసుకొని ఈ పనులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు %-% రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్నో కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం వచ్చిన తర్వాత తానే ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాజెక్టు ద్వారా నల్గొండ జిల్లాను ఫ్లోరైడ్ నుంచి కాపాడాలని ఎన్నోసార్లు మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ఎస్ఎల్బీసీ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడగకుండానే ఈ ప్రాజెక్టుకు ఎంత ఖర్చయినా పూర్తి చేయాలని సంకల్పించారని ఇది ఆనందకరమన్నారు. మూడు లక్షల ఎకరాలతో పాటు... ఫ్లోరైడ్ లేకుండా చేయడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, అంజయ్యలు సైతం ఈ విషయం గురించి పట్టించుకొన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ కార్యక్రమం వల్ల ... తాను ఇరిగేషన్ మంత్రిగా ఉండటం తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. వికారాబాద్ నుంచి ప్రారంభమయ్యే మూసీనది మంచిగా చేసేందుకు కూడా ఖర్చుకు వెనకాడకుండా ప్రభుత్వం పని చేస్తుందని ఈ విషయంలో జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ నీటికి సంబంధించి ఈ మధ్యలో కురిసిన భారీ వర్షాలకు నల్లమల్ల అడవిలోని నక్కలమండలి రిజర్వాయర్లో మల్లాపాదు తండా, కేత్యా తండాలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చేపట్టాలని సభలో ముఖ్యమంత్రిని కోరారు. అదే సమయంలో వర్షాల వల్ల నష్టపోయిన తండావాసులకు నష్టపరిహారం అందించాలని సభలో కోరారు. అనంతరం సర్వే నిర్వహించే ప్రత్యేక హెలికాప్టర్ ముందు వెళ్ళి సర్వే నిర్వహించగా... ముఖ్యమంత్రి, మంత్రుల బృందం మరో హెలికాప్టర్లో సర్వే హెలికాప్టర్ వెంట వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డి ఐ జి చౌహాన్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, తదితరులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో వ్యక్తి దారుణ హత్య



ఉప్పల్, నవంబర్ 3(విజన్ ఆంధ్ర): నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి దారుణ హత్య కు గురయ్యాడు. నాచారం పారిశ్రామిక వాడలో ఉన్న ఒక పరిశ్రమ దగ్గర రక్తపు మడుగులో పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, హత్యకు గురైన వ్యక్తి ఉప్పల్ కళ్యాణ్ పూరికి చెందిన మురళీకృష్ణ గా గుర్తించారు.మృతుడు మురళీకృష్ణ కూలి పనులు చేస్తుండగా, ఆయన భార్య కళ్యాణ్ పూరిలోని ఓ ఇంట్లో కేర్ టేకర్ గా పని చేస్తోంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీకి తరలించి, హత్యకు గల కారణాలను అన్వేషిస్తున్నారు.

## ఉప్పల్ లో మహిళల ప్రపంచ కప్పు విజయోత్సవ సంబరాలు



ఉప్పల్, నవంబర్ 3(విజన్ ఆంధ్ర ):ఇండియా మహిళల క్రికెట్ జట్టు సౌత్ ఆఫ్రికా జట్టుపై ఫైనల్స్ లో విజయ కేతనం ఏగరవేసి వరల్డ్ కప్ ను కైవసం చేసుకున్న సందర్భంగా గజ్జెల సత్యరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ లో విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సత్యరాజ్ గౌడ్ మాట్లాడుతూ 47 సంవత్సరాల చిరకాల వాంఛ అని, 140 కోట్ల దేశ ప్రజల ఆకాంక్ష అని, భారత మహిళా క్రికెట్ జట్టు గెలుపొందడం దేశానికే గర్వకారణం అని, భారత జట్టు యాజమాన్యానికి క్రీడాకారిణులకు అందరికీ కంగ్రాట్స్ తెలియజేస్తూ ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్ లో శాఫాలివర్మ, మరియు దీప్తి శర్మ విరోచిత పోరాటమే గెలుపుకు నంది పలికిందని కొనియాడారు. ఆనందోత్సవాల నడుమ విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘురాం,వేముల తిరుపతి రెడ్డి, అన్న బాలకృష్ణ, జాజుల నాగేష్ గౌడ్, శ్రీనివాస్ చారి, శ్రీహరి గౌడ్, సాయి,అల్వాల్ నాగరాజు, పొట్లూరి లక్ష్మణ్, వెంకటేష్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, మోహన్ రెడ్డి, బిక్షం రెడ్డి, రవీందర్ రెడ్డి,కొనని అంజిరెడ్డి, జగన్, అశోక్, నవీన్, కంకణాల యదగిరి గిరి, జంగారెడ్డి,నాగేష్ గౌడ్, కొత్తగట్టు శ్రీనివాస్ చారి, కృష్ణ,వినోద్, జితేంద్ర ఉషారాణి, సుభాషిణి,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్సలో కాన్పులు పెంచండి

### డాక్టర్ చందు నాయక్

మధిర , నవంబర్ 3 ( విజన్ ఆంధ్ర)మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న మండల పీహెచ్ సీ లు బనిగండ్లపాడు, దెందుకూరు, మధిర పీపీ యూనిట్, మాటూరు పేట, బోనకల్, చింతకాని, ముదిగొండ వల్లభి తదితర పీహెచ్సి వైద్య అధికారులు, మొత్తం సూపర్ వైజర్ క్యాడర్, పల్లె దవఖానా సిబ్బంది ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు కలిపి స్థానిక మార్కెట్ యార్డ్ లో వున్న రైతు వేదిక నందు సమావేశపరచి అన్ని ఆరోగ్య కార్యక్రమంలు డాక్టర్ చంద్ నాయక్ వైద్య అధికారులు సమక్షంలో సంపూర్ణముగా వర్క్ రివ్యూ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ ప్రధానముగా మాతా శిశు ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచాలి అని ప్రతి అర్హత కల్గిన బిడ్డకు సంపూర్ణ సార్వత్రిక వ్యాది నిరోధక టీకాలు డోసులు వారిగా షెడ్యూల్ ప్రకారం టార్గెట్ లు పూర్తి చెయ్యాలని అదే విధంగా అసంక్రమిక వ్యాదులు క్యాంపులు ఆన్ లైన్ వంద శాతం పూర్తి చేయాలని, పల్లె దవఖాన బస్తీ దవఖానా వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంత పట్టణ ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని ఆయన వ్యక్తి గతంగా ప్రతి సబ్ సెంటర్, పల్లె దవఖాన సిబ్బందిని రివ్యూ చేసి వర్క్ ప్రోగ్రాస్ గురించి తెలుసుకొని టార్గెట్ లు పూర్తి చెయ్యాలని డాక్టర్ చందు నాయక్ వివరించినారు. కార్యక్రమంలో పైన వివరించబడిన సిబ్బందితో పాటు మధిర టీబీ యూనిట్ సిబ్బంది కూడ పాల్గొన్నారు.

## కామారెడ్డి ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి స్వచ్ఛంద పదవి విరమణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3 ( విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి స్వచ్ఛంద పదవి విరమణ సోమవారం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో ఆయన స్వచ్ఛంద పదవి విరమణ చేశారు. కామారెడ్డి జిల్లా టిజిఓ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ కే శ్రీనివాస్ రెడ్డి గత 32 సంవత్సరం నుండి విధులు నిర్వహిస్తున్నారని అప్పటినుండి ఇప్పటివరకు ఏ ఒక్క రోజు కూడా మేమో తీసుకోకుండా విధులు నిర్వహించడం గర్వకారణం అన్నారు. కామారెడ్డి జిల్లా టీజీవో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను శాలువతో సన్మానించారు.

## టి మత్స్య యాప్ లో వివరాలు నమోదు చేయాలి

### – అదనపు కలెక్టర్ విక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3(విజన్ఆంధ్ర)టి మత్స్య యాప్ లో వివరాలు నమోదు చేయాలని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చెరువులలో ఉచిత చేప పిల్లల పంపిణి కార్యక్రమం 2025-26 సంవత్సరం పై దిశ నిర్దేశం చేస్తూ కామారెడ్డి జిల్లా లోని మొత్తం 805 చెరువులలో సుమారు 2.89 చేప పిల్లల పంపిణి లక్ష్యాన్ని ఈ నెల 20వ తేది లోపు పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు.ప్రజా ప్రతినిధుల సమక్షంలో చేప పిల్లల పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.అంతకుముందు హైదారాబాద్ నుండి మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,మత్స్య శాఖ కార్యదర్శి ,డైరెక్టర్ లతో కలసి అన్ని జిల్లాల కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం లో భాగంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఇందు కొరకు 122.22 కోట్ల రూపాయలను కేటాయించి 83.86 కోట్ల చేప పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ రూపొందించుకుని ఆ ప్రకారంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని, ఎలాంటి సంఘటనలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. టి మత్స్య యాప్ లో ప్రతి రోజు వివరాలను నమోదు చేయాలని ఈ నెల 20వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 7 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు.మత్స్య శాఖకు సంబంధించిన వెహికల్స్ ఏర్పాటు, సొసైటీలతో సమావేశాలు నిర్వహించుకోవాలని, జిల్లాలో ఈ కార్యక్రమం పారదర్శకంగా జరగాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ )విక్టర్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) మదన్ మోహన్, డిప్యూటి కలెక్టర్ రవితేజ, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సదర సమ్మేళనం


**షాద్ నగర్ లో ఘనంగా సదర్ ఉత్సవాలు**
**షాద్ నగర్ మెయిన్ రోడ్డు లో భారీ ఏర్పాట్లు**
**హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, యాదవ సోదరులు**
**దున్నపోతుల సయ్యాటలతో అలరించిన యాదవ యువకులు**
**భారీ బందోబస్తు అందించిన పోలీసులు**



రంగారెడ్డి బ్యూరో,నవంబర్02(విజన్ ఆంధ్ర):యాదవ సోదరులు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే సదర్ సమ్మేళనం షాద్ నగర్ పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగింది. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవ కమిటీ తాలూకా అధ్యక్షుడు దంగు శ్రీను అధ్యక్షతన ఈ సదర్ ఉత్సవాలను ఆదివారం రాత్రి షాద్ నగర్ మెయిన్ రోడ్డులో భారీ ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. ?ఈ సమ్మేళనానికి స్థానిక శాసనసభ్యులు శంకర్ తో పాటు పెద్ద సంఖ్యలో యాదవ సోదరులు, నాయకులు హాజరయ్యారు. వేడుకల్లో యువకులు తమ సంప్రదాయ దున్నపోతులను రకరకాలుగా అలంకరించి, డీజే చప్పుళ్లకు అనుగుణంగా దున్నపోతుల సయ్యాటలతో నృత్యాలు చేస్తూ ప్రేక్షకులను విశేషంగా అలరించారు. యాదవ సోదరుల ఉత్సాహం, సాంస్కృతిక ప్రదర్శనలు సదర్ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులకు శ్రీకృష్ణ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... యాదవ సోదరులకు సదర్ ఉత్సవాలు చాలా ప్రత్యేకమైనవని, వారి ఐక్యతను చాటే పండగగా సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. యాదవుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా సదరు ఉత్సవాల కమిటీ తాలూకా అధ్యక్షుడు దంగు శీను మాట్లాడుతూ.. యాదవులకు ఐక్యత కు ప్రతీక గా నిలిచే సదర్ ఉత్సవాలు వైభవం గా జరుగుతున్నాయని, ఇందుకు సహకరించిన యాదవుసోదరులకు, ఎమ్మెల్యే శంకర్ కు, పట్టణ ప్రజలకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. సీనియర్ నేతలు రఘునాథ్ యాదవ్, యాదగిరి యాదవ్ లు మాట్లాడుతూ... యాదవుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సదర్ ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. దీపావళి పండుగ తరువాత యాదవ సోదరులమంతా కలిసి ఈ దున్నపోతుల ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. భారీగా అలంకరించిన దున్నపోతులను వీధుల్లో ఊరేగిస్తూ, యువకులు డీజే చప్పుళ్లకు అనుగుణంగా వాటితో నృత్యాలు చేస్తూ సయ్యాటలతో అలరించడం సదర్ ప్రత్యేకత అని వారు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సదర్ సమ్మేళనం యాదవ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు, యువకులు, తదితరులు భారీగా పాల్గొన్నారు.

## ఇంకా వీడలేదు, మరో అల్ప పీడనం..

## భారీ వర్షాలు ఈ ప్రాంతాలకు తాజా హెచ్చరిక..!!



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర)బితెలుగు రాష్ట్రాలకు వర్షాలు వీడటం లేదు. వాతావరణంలో భిన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత రెండు రోజుల నుంచి పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.ఇలాంటి సమయంలో భారత వాతావరణ శాఖ ఓ కీలక అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపిందికాగా, 4వ తేదీన బంగాళాఖాతం లో మరో అల్ప పీడనం ఏర్పడనుందనే అంచనాలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైందిమొంథా తుఫాను బీభత్సం నుంచి తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. ఇదే సమయంలో వాతావరణ శాఖ మరో బాంబు పేల్చిందిఈ నెల 4వ తేదీన బంగాళాఖాతంలో మరొక అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అండమాన్ ప్రాంతం లో ఈ అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వర్షాలు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వానలు పడతాయని వెల్లడించింది. బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని వెల్లడించిందిఏపీలోని ఉత్తర కోస్తా లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా తో పాటుగా రాయలసీమలోనూ మోస్తరు నుంచి తేలిక పాటి వర్షాలు పడతాయని వాతవరణ శాఖ అంచనా వేస్తోంది. బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని, గంటకు ముప్పయి నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించిందిబిఅటు తెలంగాణలో రానున్న మూడు రోజుల వానలు కురుస్తా యని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు అండమాన్ లో అల్పపీడనం ఏర్పడితే ఆ ప్రభావంతో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. అండమాన్ లో ఏర్పడే అల్పపీడనం బలపడితే భారీ వర్షాలు మరోసారి తప్పవని అంచనా వేస్తున్నారు. ఈ మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వెల్లడించింది.

## సిపిఎం నాయకులకు మతిభ్రమించింది

**భట్టి విక్రమార్క పై ఆరోపణలు సిపిఎం విజ్ఞతకే వదిలేస్తున్నాం**
**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్**



ఖమ్మం బ్యూరో, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర)కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సోమవారం చింతకానిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు సామినేని రామారావు హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది అన్నారు. స్పందించిన డిప్యూటీ సీఎం హత్య చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారన్నారు. హత్య రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దూరమని, రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని తెలియజేశారు. హత్య రాజకీయాలు చేస్తున్నది ఎవరు గోకినపల్లి తెల్దారుపల్లి గ్రామాల్లో జరిగిన ఘటనలే నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ, పథకాలకు ఆకర్షితులైన ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతుంటే జీర్ణించుకోలేక సిపిఎం కాంగ్రెస్ పార్టీపై హత్య రాజకీయాల ముద్ర వేయడం ఏమిటని ప్రశ్నించారు. సిపిఎం పార్టీ ఆరోపించినట్లు కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు చేయదని కాంగ్రెస్ పార్టీపై హత్య రాజకీయాలు ఆరోపించిన గ్రామాల్లో భట్టి విక్రమార్కకు బ్రహ్మరథం పట్టి గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా గ్రామాల్లో అధిక మెజార్టీ వచ్చింది తెలియజేశారు. పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తుందని పోలీసు ఉన్నతాధికారులు త్వరలోనే హత్య మిస్టరీని ఛేదిస్తారని స్పష్టం చేశారు. సామినేని రామారావును హత్యగావించిన నిందితులు ఎంతటి వారైనా శిక్ష తప్పదని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. సీనియర్ నాయకులు హత్య గావించబడినప్పుడు సమన్వయంతో ఉండాలి కానీ రాజకీయ ప్రాబల్యం కోసం ఇతర పార్టీలపై నిందలు వేయడం ఎంతవరకు సమంజసం అని సిపిఎం పార్టీని ప్రశ్నించారు. అభివృద్ధి ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హత్య రాజకీయాలను సహించడని సుస్పష్టం చేశారు. ఇప్పటికైనా సిపిఎం కాంగ్రెస్ పార్టీపై నిరాదరణమైన ఆరోపణలు, నిందారోపణలు, అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

## పోలీస్ ప్రజావాణికి 11 ఫిర్యాదులు

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ డి జానకి అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ డి. జానకి ఫిర్యాదులు స్వీకరించి తక్షణ చర్యలకు ఆదేశాలు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి స్వయంగా ప్రజల నుండి వచ్చిన 11 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యలకు తక్షణ న్యాయం జరిగే విధంగా ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా పరిగణనలోకి తీసుకుంటున్నామని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి వినతులు చట్టపరంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు.తద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం, నమ్మకం పెంపొందుతుందని పేర్కొన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు పారదర్శకంగా సేవలందించడం కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు.ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అదే మా బాధ్యత, అదే మా సేవ” అని జిల్లా ఎస్పీ అన్నారు..



## పట్టాలున్న జర్నలిస్టులందరికీ ఇండ్లు కేటాయించాలి

**ఇండ్లు రాని జర్నలిస్టులకు సర్వేనెంబర్ 25లో ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలు కేటాయించాలి**
**లేనిపక్షంలో పాలమూరు టు ప్రగతి భవన్ పాదయాత్ర చేస్తాం**
**టీ డబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ డిమాండ్**



మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) బిఆర్ఎస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు ఇచ్చిన జర్నలిస్టులందరికి ఇండ్లు కేటాయించాలని లేనిపక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పట్టాలు ఉన్న జర్నలిస్టులందరికీ కబ్జాలు చేసేలా చర్యలు చేపడతామని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ అన్నారు. సోమవారం మహబూబ్నగర్ పట్టణంలో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మౌలాలి గుట్ట దగ్గర నిర్మించిన ఇండ్లలో ప్రభుత్వపరంగా అందించిన ఇళ్ల పట్టాల లబ్ధిదారులందరికీ అధికారులు నాయకులు ఇల్లా తలాంచేతులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేసులు పెడతామని బెదిరింపులు చేయడం తగదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 30 ,40 ఏళ్ల నుంచి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ కనీసం ఇల్లు కూడా లేక అద్దె ఇళ్లల్లో అవస్థలు పడుతున్న జర్నలిస్టుల బాధలు అర్థం చేసుకోవాలన్నారు. ఇండ్లు రాని జర్నలిస్టులకు ఎస్వీఎస్ గుట్ట సర్వేనెంబర్ 25 లో ఖాళీగా ఉన్న ప్లాట్ లలో సీనియర్ జర్నలిస్టులకు సర్దుబాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తామని మాట ఇచ్చి జర్నలిస్టుల పక్షాన ఒక్క కార్యక్రమం కూడా చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కొంతమంది తప్పుడు మాటలు విని అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు నిరుపేద జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. నాయకుల ఆస్తులను కాపాడుకునేది కు ఇలాంటి నిర్ణయాలు తీసుకున్న వాటికి నిబంధనలు అడ్డు రావు కానీ జర్నలిస్టుల వరకు వస్తే నిబంధనలన్నీ అడ్డు వస్తాయా అని ప్రశ్నించారు. మహబూబ్నగర్లో ఉంటున్నటువంటి కొంతమంది నాయకులు జర్నలిస్టుల సంక్షేమం అమలు కాకుండా ఎమ్మెల్యేకు అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. జర్నలిస్టుల కోరికలు నెరవేర్చేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీలోని కీలక నాయకులు చర్యలు చేపడితే వారికి వ్యతిరేకంగా మరో వర్గం అడ్డు తగలడం జర్నలిస్టు సమాజానికి తీవ్రవుని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల మధ్య విగదాల సృష్టించి జర్నలిస్టులకు నష్టం కలిగించే వ్యక్తుల తీరును సహించేది లేదన్నారు. ఎమ్మెల్యే ,కలెక్టర్ జర్నలిస్టు సంక్షేమంపై దృష్టి సారించి న్యాయం చేయాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇండ్ల కోసం టి డబ్ల్యూ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కోసం తీసుకునే టిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో కార్యాచరణతో యూనియన్ కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్ మహబూబ్నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి న్యాయం చేయకపోతే పాలమూరు నుంచి ప్రగతి భవన్ వరకు జర్నలిస్టుల ఆధ్వర్యంలో పాదయాత్ర చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టుల ఇండ్లు ఇండ్ల స్థలాలు కోసం చేసిన రిలే నిరాహార దీక్షలో నాయకులు 63 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి నేటికీ మూడు నెలలు గడుస్తున్న వాటిని పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం జర్నలిస్టులను అవమానపరచడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రిలే దీక్షలను విరమింప చేసే సందర్భంలో ఎమ్మెల్యే ప్రతినిధులుగా హాజరైన కాంగ్రెస్ నాయకులు 63 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు విముఖత చూపి వంద రోజులు గడిచిపోయిన ఒక పని కూడా ముందుకు సాగలేకపోవడం నాయకుల చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలలో కొంతమంది విలేకరులు కోట్ల చుట్టూ తిరుగుతున్నారు, మరి కొంతమంది ఇండ్ల పట్టాలు పొంది ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇల్లు రాక ఈ ప్రభుత్వంలోనైనా ఇళ్ల స్థలాలు వస్తాయని చాలామంది సీనియర్ జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ ఫౌండర్ యాదగిరి టి డబ్ల్యూ జె ఎఫ్ మీడియా సెల్ అధ్యక్షుడు పసుపుల శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి గోపాల్ కార్యవర్గ సభ్యులు కటిక రవీందర్ దామోదర్ ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు మూవీస్ రామకృష్ణ ఆనంద్ సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు

## కరీంనగర్ పోలీస్ కమీషనర్ ,గౌష్ ఆలం



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రత లకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం, అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

# ప్రతి దశలోనూ మధుమేహ జాగ్రత్తే రక్షణ –కేర్ హాస్పిటల్స్ మధుమేహ దినోత్సవ అవగాహన కార్యక్రమాలు

హైదరాబాద్, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర): నవంబర్ 14 ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వ్యాప్తంగా నెల రోజుల పాటు దయాబెటిస్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేర్ హాస్పిటల్స్ వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జరీ, వాస్కులర్ ఇంటర్ విభాగం క్లినికల్ డైరెక్టర్, విభాగాధిపతి డాక్టర్ పి.సి.గుప్తా తోకలసి ఆయన మాట్లాడుతూ మధుమేహాన్ని ముందుగానే గుర్తించడం, నివారించడం, తగిన సంరక్షణ తీసుకోవడం, అలాగే మధుమేహం వల్ల కలిగే సమస్యలు ముఖ్యంగా దయాబెటిక్ పాదం వంటి తీవ్రమైన పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దయాబెటిస్ కేవలం శరీరాన్నే కాదు, మనసును కూడా ప్రభావితం చేస్తుందన్నారు. ఇది ఒక శారీరక వ్యాధి మాత్రమే కాదు, భావోద్వేగంగా, మానసికంగా కూడా పెద్ద ఒత్తిడిని కలిగిస్తుందన్నారు. దయాబెటిస్‌తో జీవిస్తున్న ప్రతి పది మందిలో ఏడుగురు ఉద్యోగ వయసులో ఉన్నవారేనని అంటే ఈ వ్యాధి పనితీరు, ఉత్పాదకత, మొత్తం ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపుతోందని అన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకటించిన ప్రపంచ మధుమేహ దినోత్సవ థీమ్–2025 'జీవిత దశలలో మధుమేహం' ఈ థీమ్ ప్రతి దశలోనూ సమగ్ర సంరక్షణ, జీవితాంతం మద్దతు అవసరాన్ని గుర్తు చేస్తుందన్నారు. కేర్ హాస్పిటల్స్ ఈ దార్శనికతను అనుసరిస్తూ కమ్యూనిటీ ఆధారిత అవగాహన, నివారణ మరియు సహాయంలో జోక్యంపై దృష్టిసారిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నివాస ప్రాంతాలు, ఐటీ పార్కులు, మాల్స్‌లలో ఉచిత దయాబెటిస్ స్క్రీనింగ్ శిబిరాలు, ఉద్యోగుల కోసం 'మీ చక్కెరను తెలుసుకోండి' కార్యాలయ అవగాహన కార్యక్రమాలు, అలాగే పిల్లల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు 'ఆరోగ్యకరమైన టిఫిన్ పాఠశాల సెషన్లు నిర్వహించ బడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాలు మధుమేహంపై ప్రజల్లో సమగ్ర అవగాహనను పెంపొందించి, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు వైపు దారితీస్తాయన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో

ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.

సోమవారం ఐడిఓసీ(కలెక్టరేట్) కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణికి వచ్చిన 73 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు దరఖాస్తులను పెండింగ్ లో నుంచకుండా తేరగా పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆమె తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారుఅనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ పలు అంశాలపై సూచనలు చేశారు.ఆయా శాఖల జిల్లా అధికారులు వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, కె. జి.బి.వి లను నెల మొదటి వారం లో తనిఖీ చేసి విద్యా ఐ అప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.



వానాకాలం పంట కొనుగోలుకు సంబంధించి ఐ కె.పి.పి. ఎ .సి ఎస్ ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కనీస సౌకర్యాలను,కొనుగోలు కేంద్రాలలో కావలసిన సదుపాయాలపైన్నే ఏర్పాటు చేసి ప్రారంభించాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మండల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకొనని లబ్ధిదారులను రద్దు చేసి వారి స్థానంలో స్థానిక శాసన సభ్యులతోఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించి కొత్త గా ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేయాలిఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

## దేవకీ కన్సల్టెన్సీ అబ్రోడ్ జాబ్స్ ఎడ్యుకేషన్, ఇన్ఫ్రా సర్వీస్, పార్లర్ ప్రారంభం

కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా "దేవకీ కన్సల్టెన్సీ అబ్రోడ్ జాబ్స్ %e% ఎడ్యుకేషన్" సేవలందించాలన్నారు బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ . సోమవారం 132-జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం గార్డెన్ బస్తీలో ఉప్పల హరి వేణు గోపాల్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభమైన "దేవకీ కన్సల్టెన్సీ అబ్రోడ్ జాబ్స్ %e% ఎడ్యుకేషన్", "దేవకీ ఇన్ఫ్రా సర్వీస్", "దేవకీ పార్లర్" కార్యాలయాలను ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ, విదేశాలలో ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి, నిరుద్యోగ యువతకు మార్గదర్శకత్వం ఇవ్వడంలో దేవకీ కన్సల్టెన్సీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. "ప్రతి యువకుడు స్వావలంబన దిశగా అడుగులు వేయడానికి ఇలాంటి సంస్థలు దోహదపడాలి అన్నారు. ఉపాధి అంటే కేవలం ఉద్యోగం కాదు ఇది జీవనోపాధి మార్గం. యువతలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, ఉపాధి కల్పనలపై



ప్రభుత్వం కూడా ప్రాధాన్యం ఇస్తోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, గార్డెన్ బస్తీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నీరుడు రాజేష్, సంఘసభ్యులు జి. సత్యనారాయణ, కాలనీ వాసులు నర్సింగ్ రావు, ఉమామహేశ్వర్, ఎం. శ్రీనివాస్, సిహెచ్. సురేష్, సందీప్, భరత్, సాయి, మహేశ్వర్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు నల్ల ప్రసాద్, కుంట వేణు, నల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఎక్సైజ్ సిబ్బంది దాడుల్లో 17 బాటిల్ల డిఫెన్స్ మద్యం స్వాధీనం – సీఐ సంపత్ కృష్ణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా కేంద్రంలో దాడుల్లో డిఫెన్స్ కు చెందిన పదిగోడు మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సి ఐ సంపత్ కృష్ణ చెప్పారు. నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారి హనుమంతరావుల ఆదేశాలతో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించగా నాన్ డ్యూటీ పేడ్ లిక్కర్ బయటపడింది అన్నారు. యాదగిరి , సుధాకర్ల నుండి పదిగోడు బాటిల్లను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఈ దాడుల్లో కామారెడ్డి అర్బన్ ఎస్సై విక్రం కుమార్, సిబ్బంది దేవ కుమార్, శ్రీ రామ, రమ, మైసరాజ్ ఆంజనేయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

కోరుట్ల పేట ప్రభాస్ :కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు%–%సరోజనమ్మ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.భక్తి %–% సేవ అనే రెండింటిని సమానమైన భావంతో ఉన్నతంగా నిలబెట్టే ఆచరణలో భాగంగా కళ్యాణోత్సవానికి విచ్చేసిన గ్రామస్తులు మరియు భక్తులందరికీ స్వయంగా ముందుకు వచ్చి అన్నదాతలుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మహోత్సవంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కట్కం రాజేష్, మాజీ ఎంపిపి తోట నారాయణ, మాజీ ఎంపిసి చైర్మన్ నర్సయ్య రావు, మాజీ సర్పంచ్ తోటి లింగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంతం రాజం తదితర నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అల్వాల్ లో ఎక్కడ చూసినా బాల కార్మికులే...!

## బిల్డర్ల చేతులు నలిగిపోతున్న బాల కార్మికులు పట్టించుకోని అధికారులు..

అల్వాల్, విజన్ ఆంధ్ర నవంబర్ 3: అల్వాల్ లోఎక్కడ చూసినా బాల కార్మికులే కనిపిస్తున్నారు.బడికి వెళ్ళాల్సిన వయసులో పొట్ట కూటి కోసం బతుకు దెరువు మార్గంగా ఎంతో మంది బాలబాలికలు బాలకార్మికులుగా మారుతున్నారు. ముఖ్యంగా అల్వాల్ లో భవన నిర్మాణ పనులలో బాలకార్మికులు ఉంటుండటం శోచనీయం.వరిశ్రమల్లో, హెూటళ్లలో,దుకాణాల్లో, మార్కెట్లో, కూలీ అడ్డాల మీద నిలబడి పని కోసం పడిగాపులు కాస్తున్నారు. ఎంతో మంది చిన్నారులు పనికి వెళుతూ వచ్చే పైసలతో తమ పొట్టనింపుకుంటున్నారు. ప్రభుత్వం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సరైన చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడుతుందని స్థానికులు విమర్శిస్తున్నారుచిన్నారుల భవిష్యత్తును కాపాడాల్సిన కార్మికశాఖ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం



ఆందోళనలకు గురి చేస్తోంది. ఎక్కడ చూసినా ఏ పని దగ్గర చూసినా బాల కార్మికులే అధికంగా కనపడుతున్నారు. అధికారులు మాత్రం బాల కార్మికులతో పని చేయిస్తేచర్యలు తీసుకుంటామని ఆర్భాటపు ప్రకటనలతో కాలం వెళ్లదీస్తున్నారు. పత్రికలలో వెలుగులోకి వచ్చినప్పుడు మాత్రం తూతూ మంత్రంగా ఒకరిద్దరు బాలకార్మికులను గుర్తించి, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిస్తున్నా మని ప్రకటించుకోవడమే తప్ప ఆచరణ సాధ్యం కావడం లేదు. చిన్న పిల్లలతో పనిచేయిస్తున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. పట్టుకున్న పిల్లల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.14 సంవత్సరాలు కూడా దాటని ఓ బాలుడు బహుళ అంతస్తుల నిర్మాణంలో పని చేస్తున్నా, అధికారులు ఎవ్వ రూ పట్టించుకోవడం లేదు.అల్వాల్ భూదేవి నగర్ లో బాల కార్మికులు కింది నుండి పై అంతస్తుల వరకు ఇసుక, సిమెంట్, ఇటుక బాల కార్మికులతో పై అంతస్తులకు మోయిస్తున్నాడు బిల్డర్.ప్రమాద వశాత్తు పై అంతస్తు నుండి బాలుడు పడిపోతే ఎవరు బాధ్యులు.. ? బాల కార్మికులతో పని చేపియ్య కూడదని గతంలో రాచకొండ పోలీస్ కమిషనర్ హెచ్చరించినా, ఆయన మాటలు కూడా లెక్కచేయ కుండా, అల్వాల్ లో బిల్డర్ లు తమ ఇష్టానుసారంగా బాల కార్మికులతో పనులు చేయి స్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తనిఖీలు చేపట్టి, బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ వాడల్లో వినియోగించాలి

## జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన ఎమార్పిఎస్ జిల్లా సెక్రెటరీ చిలక దేవ బిక్షం ఎస్సీ ఎస్టీ కమిషన్కు త్వరలో ఫిర్యాదు

హుజూర్ నగర్ నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దళిత వాడల్లోనే వినియోగించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ చిలక దేవబిక్షం అన్నారు. మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు క్రింద మంజూరు అయిన 50 లక్షలు సిసి రోడ్ల నిర్మాణను ఎస్సీ కాలనీలో కాకుండా గ్రామంలో వేరే కమ్యూనిటీ బజారులో వేయడం ఏంటని అట్టి బాధ్యులైన అధికారులపై చర్యతీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెదవీడు గ్రామవాసి చిలక దేవ బిక్షం సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన పత్రిక మిత్రులతో మాట్లాడుతూ పెదవీడు గ్రామంలో మంజూరైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ కాలనీలో కాకుండా పెద్ద మసీదు నుండి వల్లపురు నారాయణ గౌడ్ ఇంటి వరకు వేయటం జరిగిందని,మేజర్ గ్రామపంచాయతీ అయినా మా గ్రామంలో ఎస్సీలు పైన మేము మాదిగలు,మాలలు ఎక్కువ జనాభా ఉన్నాము. అలాంటిది మా దళితుల బజార్లు పోయకుండా వాటిని వేరే కమ్యూనిటీ బజార్లో వేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సమాజంలో దళితులపై ఇంకా వివక్షత పోలేదని రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ప్రభుత్వం మా దళితుల



కోసం రోడ్లు డ్రైనేజీలు మంజూరు చేసినప్పటికీ ఈ సమాజంలో ఇంకా కొంత మంది మాపై ఎదురుదలకు చూసి జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఇట్టి విషయంపై త్వరలో ఎస్సీ ఎస్టీ కమిషనర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# నూతన గృహప్రవేశం చేసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్



కోరుట్ల :కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ తిరుమల గంగాధర్ సోమవారం నూతన గృహప్రవేశ సందర్భంగా పట్టణ ప్రముఖులు, అధికారులు, పాత్రికేయులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈకార్య క్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా దండోర ఎడిటర్ డాక్టర్ పేట భాస్కర్ శాలువాతో తిరుమల గంగాధర్ ను ఘనంగా సన్మానించారు. టిడబ్ల్యుజెఎ రాష్ట్ర అధ్యక్షులు టైగర్అలీ నవాజ్, నేటి ఉదయం ఎడిటర్ బలిజారెడ్డి పాత్రికే యులు సామల్ల శ్రీనివాస్, రాజేందర్,పెడిమల్లరాజు, శోభన్ రావు, షేక్ రహీం, మార్గా సతీష్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంతం రాజం, గంగాధర్, చింత మోహన్, స్వజన్ జేపీసీ నాయకులు ఎస్ రాజయ్య, రాజేష్, మాజీ కౌన్సిలర్లు మోర్తాడ్లక్ష్మీ నారాయణ,ఎంబేరి నాగభూ షణం, అన్వర్, ముల్క ప్రసాద్, షాహెద్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారకముందే తెల్లారిన బతుకులు

- చేవెళ్ల మార్గంలోని హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై విషాదం
- రోడ్డుమీదే మృత్యు ఘాటు.. ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్
- 19 ప్రాణాలు కోల్పోయారు.. మరో 25 మంది గాయాలపాలై ఆసుపత్రుల్లో
- కంకర మోసే ట్రక్కు బస్సుపై పడి ఊపిరాడక పలువురు మృతి
- గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి గురుతరంగా ఉందని వైద్యుల నివేదిక



చేవెళ్ల,నవంబర్ 03 (విజన్ ఆంధ్ర):చేవెళ్ల మండల పరిధిలో సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదం ప్రాంతమంతటా తీవ్ర విషాద వాతావరణాన్ని నెలకొల్పింది. తాండూర్ నుంచి హైదరాబాద్ వైపు బయలుదేరిన ఆర్టీసీ బస్సును ఎదురుగా వచ్చిన ఓ టిప్పర్ అతివేగంగా ఢీకొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తోన్న 19 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 25 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం మీర్జాగూడ స్టేజి సమీపంలోని బీజాపూర్ హైవేపై చోటుచేసుకుంది. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టీఎస్ 34 టీఏ 6354) ఉదయం 4:30 గంటలకు బయలుదేరింది. మార్గమధ్యంలో ఎక్కిన ప్రయాణికులతో కలిపి మొత్తం 72 మంది ప్రయాణికులు ఉన్నారు. ఆర్టీసీ బస్సు చేవెళ్ల–మీర్జాగూడ వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న కంకరతో లోడ్ ఉన్న టిప్పర్ (టీజీ 06 టీ 3879) ఢీకొట్టింది. ఢీకొట్టినటువంటి శక్తి ఎక్కువగా ఉండటంతో బస్సు కుడి వైపు వరుస సీట్లు నుజ్జునుజ్జయిపోయాయి. టిప్పర్‌లో ఉన్న కంకర బస్సులోకి పడిపోవడంతో పలువురు ఊపిరాడక మరణించారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా టిప్పర్ డ్రైవర్ కూడా మృతి చెందారు.**– ప్రాణాలు కోల్పోయినవారు...** ఈ ప్రమాదంలో మృతి చెందిన 19 మందిలో 12 మంది మహిళలు, 6 మంది పురుషులు, 10 నెలల చిన్నారి ఉన్నారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ ఘటనలో మరణించిన వారిలో తాండూర్ ప్రాంతానికి చెందినవారి సంఖ్య ఎక్కువ. బస్సులో ప్రయాణిస్తున్న విశ్వవిద్యాలయ విద్యార్థినులు నందిని (డిగ్రీ 1వ సంవత్సరం), సాయిప్రియ (డిగ్రీ 3వ సంవత్సరం), తనూష (ఎంబీఏ) ముగ్గురూ ఒకే కుటుంబానికి చెందినవారు కావడం హృదయ విదారకం. జీవిత బంధుల వివాహానికి హాజరై తిరిగి హైదరాబాద్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మరో కుటుంబానికి చెందిన తండ్రి, కొడుకు, అక్కాచెల్లెళ్లు ఇలా పలువురు ఒకే కారులో ప్రయాణిస్తూ మృతి చెందారు.**– మృతుల బంధువుల వరస కేకలు...**చేవెళ్ల ప్రభుత్వ దవాఖాన మార్చురీ వద్ద దృశ్యం హృదయాన్ని కలిచివేసింది. తమ సన్నిహితులు మృతి వార్త విన్న వారంతా ఆసుపత్రి వద్దకు చేరుకొని కన్నీరుమున్నీరయ్యారు. ఉదయం జరిగిన ప్రమాదంలో మరణించిన 19మంది మృతదేహాలను మధ్యాహ్నం 3 గంటల వరకూ పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక వైద్య బృందాలు ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. **– మంత్రి, ప్రజాప్రతినిధుల పరామర్శ...**దుర్ఘటనతో స్థానికులు తీవ్రంగా కుదేలయ్యారు. మృతుల బంధువులను ఆత్మీయంగా పరామర్శించేందుకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు రోహిత్‌రెడ్డి, కేఏస్ రత్నం తదితరులు చేవెళ్ల ఆసుపత్రిని సందర్శించారు.

# 42% పై బీసీలను బుకాయిస్తే ఊరుకోం

**పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టే బాధ్యత రాహుల్‌దే**
**బీసీ మంత్రులు అవసరమైతే రాజీనామాలు చేయాలి**
**అవహేళన చేసే బీజేపీ ఎంపీల ఇండ్లను ముట్టడిస్తాం**
**బీసీ జేఏసీ సమావేశంలో వక్తల హెచ్చరికలు**
**9వ షెడ్యూల్‌లో చేర్చితేనే రక్షణ: వీ శ్రీనివాస్‌గౌడ్**
**పార్టీలకు అతీతంగా పోరాడాలి: మధుసూదనాచారి**
**6 నుంచి అష్టాంగ ఆందోళన**



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర ) హైదరాబాద్/ బంజారాహిల్స్ : రిజర్వేషన్ల పేరిట బీసీలను బుకాయిస్తే ఉపేక్షించేది లేదని బీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ప్రైవేట్ బిల్లులను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీయే ప్రవేశపెట్టి నిబద్ధతను నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అందుకు బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత వహించాలని కోరారు. బీసీ జేఏసీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం బీసీ జేఏసీ వరింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ కళింగభవన్‌లో ఆదివారం కొనసాగింది. సమావేశంలో పాల్గొన్న జేఏసీ నేతలు, వక్తలు మాట్లాడుతూ.. పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టడంతోపాటు మద్దతు కూడగట్టే బాధ్యత కూడా ఇండియా కూటమి మీద, రాహుల్‌గాంధీ మీద ఉన్నదని చెప్పారు. ధర్నాలు, దీక్షలతో రిజర్వేషన్లు రావని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వం వహించి బీసీ జేఏసీ, అఖిలపక్షాన్ని రాహుల్‌గాంధీతో సమావేశపరచాలని, నిబద్ధత నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల హకులను అవహేళన చేసే బీజేపీ ఎంపీలను తెలంగాణలో తిరగనీయబోమని, వారి ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బీసీలకు 42% రిజర్వేషన్ల అమలయ్యే వరకూ బీసీ మంత్రులు జేఏసీ పక్షాన నిలవాలని, అవసరమైతే మంత్రి పదవులకు రాజీనామా చేసి ప్రజా ఉద్యమంలో పాల్గొనాలని డిమాండ్ చేశారు. పార్టీపరమైన రిజర్వేషన్లంటూ బుకాయిస్తే ప్రభుత్వాన్ని ఎకడికి అకడ స్తంభింపజేస్తామని హెచ్చరిం చారు. ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే, ఢిల్లీ కేంద్రంగా పార్లమెంటులో పార్టీల మద్దతు కూడగట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. న్యాయవాదులు, జర్నలిస్టులు, ఉద్యోగులు, కులవృత్తులు, విద్యార్థుల భాగస్వామ్యంతో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి కమిటీల నిర్మాణం చేపట్టి, బీసీ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. సమావేశంలో కో చైర్మన్ దాసు సురేశ్, కో ఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, జూలూరి గౌరీశంకర్, బీసీ సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవా ద, డాక్టర్స్, మేధావుల సంఘాల నేతలతోపాటు అన్ని యూనివర్సిటీల నుంచి ప్రొఫెసర్లు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

సంపూర్ణ మద్దతు ఇస్తాం: మధుసూదనాచారి దశాబ్దాలుగా బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతూనే ఉన్నదని శాసనమండలిలో బీఆర్‌ఎస్ పక్ష నేత స్పీకర్ మధుసూదనాచారి ఆవేదన వ్యక్తంచేశారు. పార్టీలను పకనపెట్టి బీసీలకు సామాజిక న్యాయం దక్కడానికి తెలంగాణలో మరో పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల సాధనలో బీసీలు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ కాదనే రీతిలో ఒకే జట్టుగా పోరాడాలని కోరారు. బీఆర్‌ఎస్ పార్టీగా, బీసీ బిడ్డలుగా బీసీ జేఏసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని సూచించారు.

9వ షెడ్యూల్‌లో చేర్చితేనే రక్షణ శ్రీనివాస్‌గౌడ్ : రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే బీసీలకు కల్పించిన 42% రిజర్వేషన్లకు రక్షణ లభిస్తుందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆ బాధ్యత బీజేపీ, కాంగ్రెస్‌దేనని ఆ దిశగా ఒత్తిడి పెంచేందుకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓ సారి బిల్లులని, మరోసారి జీవో, ఆర్డినెన్స్ అంటూ పూటకో మాట చెప్తూ బీసీలను మోసం చేసిందని మండిపడ్డారు. బీజేపీ సైతం 9వ షెడ్యూల్లో చేర్చకుండా బీసీలను వంచిస్తున్నదని విమర్శించారు.

పోరాడితేనే రిజర్వేషన్లు: నారాయణమూర్తి : తరతరాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని సినీ నటుడు ఆర్ నారాయణమూర్తి డిమాండ్ చేశారు. అంబేదర్, ఫూలే చూపించిన మార్గంలో బీసీలు ఐక్యమై గల్లీ నుంచి ఢిల్లీ వరకు దండుకట్టాలని, పోరాడితే పోయేదేమీలేదని పేర్కొన్నారు. బీసీలు తమ హకుల కోసం ఐక్యంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు.

నవంబర్ 6 నుంచి అష్టాంగ ఆందోళనలు : బిబీసీ రిజర్వేషన్ల సాధనకు జేఏసీ భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. అష్టాంగ ఆందోళనలు పేరిట ఉద్యమించాలని తీర్మానించింది. ఈ నెల 6వ తేదీన పూలే, అంబేదర్ విగ్రహాల ఎదుట మౌనదీక్షలు, 13న బీసీల ధర్మపోరాట దీక్షలు, 16న రన్ ఫర్ సోషల్ జస్టిస్, 18న ఎంపీలతో బీసీల ములాఖత్, 23న అఖిలపక్ష పార్టీల సమావేశం, డిసెంబర్ మొదటి వారంలో చలో ఢిల్లీ, పార్లమెంటు ముట్టడి, డిసెంబర్ మూడోవారం నుంచి బీసీల బస్సుయాత్ర, జనవరి 4వ వారంలో 'వేలవృత్తులు- కోట్ల గొంతులు' అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు.

## బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ నవంబర్వ్ 3 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): తానూరు మండలం బేల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పటిష్ట గస్తీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం తానూరు మండలం బేల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనందున పక్క రాష్ట్రం నుంచి పంట అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, నిరంతరం పటిష్ట నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ గుండా జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాహనాల వివరాల నమోదుకు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు. ఈ తనిఖీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి, మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలి..

### గడ్డం శ్రీహరి చౌదరి



మధిర నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మొక్కజొన్న వరి ధాన్యం అదేవిధంగా సిసిఐ ద్వారా కొనుగోలు చేసే పత్తి విషయంలో రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరించాలని, తరుగు పేరుతో, తారం పేరుతో, రైతుల్ని ఇబ్బంది పెట్టకుండా పారదర్శకంగా కొనుగోలు చేయాలని బిజెపి మధిర మండల శాఖ డిమాండ్ చేసింది,, అసలే రైతులు అధిక వర్షాలతో కష్టాల్లో ఉన్నారని చేతికి వచ్చిన పంట విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని, రైతులకు ఇబ్బందిని కలిగిస్తే బిజెపి తరఫున నిరసన తెలియజేస్తామని తెలియజేశారు. కొనుగోళ్లలో దళారుల ప్రాధాన్యం తగ్గించి రైతులకు నేరుగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## శివ మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 3(విజన్ ఆంధ్ర)

మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని పద్మావతి కాలనీ అయ్యప్ప కొండపై కొలువైన శివ మార్కండేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరవ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా ఈ వేడుకలకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రాల మధ్య ఎమ్మెల్యేకి వేద ఆశీర్వాదం అందించడంతో పాటు తీర్థప్రసాదాలు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ శివ మార్కండేయ స్వామి ఆశీస్సులు మహబూబ్‌నగర్ ప్రజలందరి పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శాంతి, ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతిఒక్కరికీ స్వామివారి అనుగ్రహం కలగాలి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, దేవాలయ కమిటీ సభ్యులు పల్లాటి బాలరాజ్, దాసు వెంకటేష్,వెంకటేష్ , సుకుమార్, పద్మనాభుడు, బిజ్జా శంకర్, పల్నాటి బుచ్చన్న, బి.నాగరాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో పోస్ట్‌మార్టమ్ పూర్తి బంధువులకు శవాలు అప్పగింత

రంగారెడ్డి,నవంబరు3 : రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం ఘటనలో మృతులకు శవపరీక్ష పూర్తి చేసి బంధువులకు అప్పగించారు. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సు, టిప్పర్ డ్రైవర్లతో పాటు 19 మంది మృతిచెందగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ఖానాపూర్ గేట్ దగ్గర ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఎక్కువగా తాండూరు వాసులు ఉన్నారు. అయితే, చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో 18 మంది మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయింది. తాండూరు, వికారాబాద్, గాంధీ, ఉస్మానియా వైద్యులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించారు. మృతదేహాలని వారి స్వస్థలాలకి పంపించారు. నాగమణి మృతదేహం కర్ణాటకలోని భానూర్‌కు తరలించారు.

## మత్స్య కార్మిక కుటుంబాల అభ్యున్నతే లక్ష్యం

**మల్కపేట రిజర్వాయర్ లో ఉచిత చేపపిల్లల విడుదల**
**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



వేములవాడ ఆర్ సి నవంబర్ 03 (విజన్ ఆంధ్ర: మత్స్య కార్మిక కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో మల్కపేట రిజర్వాయర్ లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు 100% సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నారని తెలిపారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోనికి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 456 చెరువుల్లో రూ. కోటి 78 లక్షల విలువైన 1కోటి 48 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నిర్వహించనున్నామని తెలిపారు. మల్కపేట రిజర్వాయర్లో మొత్తం 7 లక్షల 50 వేల చేపపిల్లలు పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. 80 నుంచి 100 ఎం ఎం సైజ్ ఉన్న 1,74, 674 చేప పిల్లలు పోశారు. మత్స్య కారులకు ఉపాధి కల్పించేందుకు కేజ్ కల్చర్, ఇతర విధానాలు అమలు చేస్తామని వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట మండలంలోని గ్రామాల పొలాలకు సాగు నీరు విడుదల చేశామని గుర్తు చేశారు. మల్కపేట రిజర్వాయర్ పైకి వెళ్లే సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

మత్స్య కార్మికులు ఆర్థిక అభ్యున్నతి..

జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మల్కపేట జలాశయంలో 7 లక్షల 50 వేలకు పైగా చేప పిల్లలను విడుదల చేయడానికి సన్నాహాలు చేయడం జరిగిందని తెలిపారు. 100 శాతం సబ్సిడీతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో వచ్చే 10 రోజుల్లోగా చేప పిల్లలను విడుదల చేస్తామని అన్నారు. దీనికోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మత్స్య కార్మికులు ఆర్థిక అభ్యున్నతి సాధించడం కోసం ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, డీఏఓ అఫ్జల్ బేగం పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన నిలబడి ఉండగా డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

**సామీర్పేట్ మండలంలోని దేవరయంజాల్‌లో విషాద ఘటన**



పేట్ బషీరాబాద్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): దేవరయంజాల్ గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. పోలీసుల సమాచారం ప్రకారంతేదీ 03.11.2025 ఉదయం సుమారు 11.10 గంటల సమయంలో దేవరయంజాల్ గ్రామానికి చెందిన గౌడుగు బాలరాజు (వయసు 44), వృత్తి: ప్రైవేట్ జాబ్, ఇంటి నంబర్ 3-118 వద్ద నివసిస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం తన ఇంటి ముందు ఉన్న భవాని డయాగ్నస్టిక్ సెంటర్ వద్ద రోడ్డు పక్కన నిలబడి ఉండగా, తూముకుంట వైపు నుంచి దేవరయంజాల్ వైపుకు అతివేగంగా వస్తున్న డీసీఎం (నెంబర్ AP 36 V 8614) డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడపడంతో రోడ్డు పక్కన ఉన్న బాలరాజును గమనించకుండానే ఢీకొట్టాడు. బలంగా ఢీ కొట్టడంతో బాలరాజు ఎగిరి పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే రక్తస్రావమయ్యాడు. తక్షణమే స్థానికులు అంబులెన్స్‌లో గాయపడిన వ్యక్తిని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అయితే మధ్యాహ్నం 12:28 గంటల సమయంలో వైద్యులు బాలరాజు మరణించినట్లు నిర్ధారించారు. మృతుడు ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈ ఘటనపై మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఫీజు బకాయిలపై మాట తప్పిన రేవంత్ ప్రభుత్వం..?

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్**
**ఫీజు బకాయిలు ఇవ్వమంటే విజిలెన్స్ దాడులా...?**
**యాజమాన్యాలను బ్లాక్‌మెయిల్ చేస్తున్న ప్రభుత్వం...**
**విద్యార్థుల చదువులతో ప్రభుత్వం చెలగాటమా..?**
**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద భారీ నిరసన...**




బోడుప్పల్,నవంబర్ 03(విజన్ ఆంధ్ర) : బకాయిలు ఇవ్వకుండా కళాశాలలపై విజిలెన్స్ దాడులు సిగ్గుచేటని,పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కళాశాలలపై విజిలెన్స్ దాడులకు,ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సంఘం) ఆధ్వర్యంలో ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఉప్పల్ డిపో వద్ద భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, ఇప్పుడు విజిలెన్స్ తనిఖీల పేరుతో కళాశాలలను బెదిరించడం ప్రభుత్వం సిగ్గుపడాల్సిన విషయం. యాజమాన్యాలను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం ఆపాలి. బకాయిలు చెల్లించిన తర్వాతే తనిఖీలు జరపాలి," అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాకుండా వేలాది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్వర్ పేర్కొన్నారు. "ప్రభుత్వం ఏర్పడినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినెల 500 కోట్ల చొప్పున బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు కేవలం 300 కోట్లు మాత్రమే విడుదల చేశారు. దసరా, దీపావళి పండుగలలోపు 1200 కోట్లు ఇస్తామని చెప్పి మోసం చేశారు," అని ఆయన మండిపడ్డారు. యాజమాన్యాల ఆర్థిక కష్టాలు బకాయిలు రాకపోవడంతో కళాశాలలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేకపోతున్నాయని, విద్యార్థులు తమ సర్టిఫికెట్లు తీసుకోలేక చదువులు ఆగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆపి ఫీజు బకాయిలు తక్షణం విడుదల చేయాలన్నారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఉద్యమాలు తీవ్రతరం చేస్తుందని, మంత్రులు, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, నాయకులు అరవింద్, సందీప్, వికారం, సాయి, శ్రీకాంత్, వంశీ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సేవల కోసమే న్యాయ సేవా కేంద్రాలు



కోరుట్ల ఆర్సీ, అక్టోబర్ 03 ( విజన్ ఆంధ్ర ) : పేద ప్రజలు, బాధితుల కోసమే ఉచిత న్యాయ సేవా కేంద్రాలు ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ డి. నాగేశ్వర్ రావు అన్నారు. సోమవారం లీగల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్‌లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు చెల్లించి న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేనివారికి మండల లీగల్ సర్వీసెస్ ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసే సౌకర్యం ఉం దన్నారు. పోలీస్ స్టేషన్ లో న్యాయం జరగని పక్షంలో కూడా బాధితులు కేంద్రాన్ని సంప్రదించి, సత్వర న్యాయం పొందవచ్చున్నారు. లోక్ అదాలత్ కార్యక్రమాలు కూడా లీగల్ సర్వీసెస్ కేంద్రాల ద్వారే జరుగుతాయాని, ఈ నెల 15 రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ హాఫీజ్, మీడియాషన్ సభ్యులు మచ్చ రమణ మూర్తి, చాప వందన, ఒజ్జెల శ్రీనివాస్, తునికి వేణుగోపాల్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.